Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 321 | హైదరాబాద్ | బుధవారం 07 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



ఎస్ఎంఈలకు గ్రోత్ ఫండ్..

రేవాణాకు మాస్టర్‌ప్లాన్

- చిన్న, మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి రూ.10 వేల కోట్లతో నిధి
- రవాణా, లాజిస్టిక్స్ సమన్వయానికి 'ఐటీఎల్ఏ' ఎస్పీవీ ఏర్పాటు
- పదేళ్ల దార్శనికతతో నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ మాస్టర్ ప్లాన్
- మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయాలు
- మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 06 (ప్రజాతీర్పు)

దేశంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎస్ఎంఈ) వృద్ధికి మరింత ఊతమిచ్చేలా కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్ఎంఈల్లో ప్రత్యక్ష ఈక్విటీ పెట్టుబడుల కోసం రూ.10 వేల కోట్లతో ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్(ఎస్‌జీఎఫ్) ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ

- 2వ పేజీలో



సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా

ముగ్గురి ప్రమాణం

- సుప్రీంలో మూడుకు పెరిగిన మహిళా జడ్జిల ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 06 (ప్రజాతీర్పు)

దేశ సర్వోన్నత న్యాయస్థానంలో కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సునీతా అగర్వాల్, జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్‌తో సుప్రీంకోర్టు ఆవరణలో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. తాజా నియామకాలతో సుప్రీంకోర్టులో సీజేఐతో కలుపుకొని మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 37కు చేరింది. మరో న్యాయమూర్తి పదవి ఖాళీ ఉంది. సెప్టెంబర్ 28న కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్రం ఈ ముగ్గురు న్యాయమూర్తుల నియామకాలను నోటిఫై చేసిన సంగతి తెలిసిందే. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఈ ముగ్గురూ గతంలో వేర్వేరు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేశారు. అలహాబాద్‌ను మాతృ హైకోర్టుగా కలిగిన జస్టిస్ సునీతా అగర్వాల్.. పదోన్నతికి ముందు


- 2వ పేజీలో

తెరపైకి బీసీ సీఎం.. భవిష్యత్‌లో బడుగులకు అవకాశం?

- హాట్ టాపిక్‌గా పీసీసీ చీఫ్ వ్యాఖ్యలు
- అనుముల పెత్తనం కట్ చేసేందుకేనా?
- బీసీలను తమ వైపు తిప్పుకునే యత్నామా?
- ఇరకాటంలో రేవంత్‌రెడ్డి వర్గం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవి గండం పొంచి ఉందా? ఆయనను తొలగించి బీసీ నాయకుడికి ప్రభుత్వ పగ్గాలు అప్పగించాలని పార్టీ అధిష్ఠానం ఆలోచిస్తోందా? ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో పాటు తన సామాజిక వర్గానికే ప్రాధాన్యం ఇవ్వడం.. తన సొంత సోదరుల ఆస్తులు పెరగడం, కుమార్తె వేల కోట్ల పెట్టుబడులతో వ్యాపారం వంటి కారణాల నేపథ్యంలో సీఎంగా రేవంత్‌రెడ్డిని మార్చాలని భావిస్తున్నారా అంటే పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యలు అవుననే అనిపిస్తున్నాయి.



నేనే సీఎం..

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావొస్తున్నది. ఈ క్రమంలో ఈ టర్మ్‌తో పాటు వచ్చే టర్మ్ కూడా నేనే సీఎం అంటూ రేవంత్‌రెడ్డి చెప్పుకున్నారు. రేవంత్ రెడ్డి పదవిలో ఉండగానే బీసీ సీఎం అంటూ మహేష్‌కుమార్ గౌడ్ బాంబు పేల్చారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో భవిష్యత్తులో తెలంగాణకు బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ప్రకటించారు. ఈ ప్రతిపాదనకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు స్వయంగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కూడా మద్దతు ఇస్తారని ఆయన ప్రకటించారు. రేవంత్ రెడ్డి వంటి బలమైన నేత, వచ్చే టర్మ్ కూడా తానే సీఎంనని ప్రకటించుకున్న నేపథ్యంలో హఠాత్తుగా బీసీ సీఎం అనే వాదం ఎందుకు వచ్చిందన్న విషయం చర్చనీయాశంగా మారింది.

నాయకత్వం వద్దనుకుంటున్నారా?

తెలంగాణ కాంగ్రెస్‌లో తన బలం పెంచుకునే పనిలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్నది ప్రస్తుతం జరుగుతున్న చర్చ. పార్టీ కంటే తన వ్యక్తిగత ఇమేజ్ డెవలప్ చేసుకోవడానికి ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారనే చర్చ ఎప్పటినుంచో జరుగుతోంది. అయితే, పీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యల వెనుక కాంగ్రెస్ హైకమాండ్ పక్కా సామాజిక ఇంజనీరింగ్ వ్యూహం ఉందనేది మరొక బలమైన విశ్లేషణ. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ జనాభా ప్రాతిపదికన భాగస్వామ్యం అనే నినాదంతో కుల గణనను ప్రధాన ఎజెండాగా ముందుకు తీసుకెళ్తున్నారు. తెలంగాణలో జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ ఓటు బ్యాంకును కాంగ్రెస్ వైపే తిప్పుకోవడానికి, బీజేపీ విసురుతున్న బీసీ సీఎం ఆకర్షణీయమైన నినాదానికి చెక్ పెట్టడానికే మహేష్ గౌడ్ ఈ వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా సాగుతున్న పవర్ పాలిటిక్స్‌కు స్పష్టమైన సంకేతం. రేవంత్ రెడ్డి పార్టీలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా నిరోధించడానికి, తదుపరి అసెంబ్లీ ఎన్నికల నాటికి బీసీ నాయకత్వాన్ని ప్రత్యామ్నాయ శక్తిగా ప్రొజెక్ట్ చేయడానికి పీసీసీ వర్గాలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ పరంగా సొంత బీసీ నేతలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పడం ద్వారా అసంతృప్తిగా ఉన్న బీసీ ఓటర్లకు, ద్వితీయ శ్రేణి నాయకులకు ఆశలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది.

మొదటి నుంచి అసమ్మతే..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే సీఎం పీఠంపై అసమ్మతి మొదలైంది. రేవంత్ రెడ్డిని కుర్చీ దింపేందుకు కాంగ్రెస్ లోపలే కుట్రలు జరుగుతున్నాయి నడానికి మహేష్ గౌడ్ కామెంట్స్ నిదర్శనం అని ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నాయి. రేవంత్ స్వయంగా బీసీ సీఎంకు మద్దతిస్తారని చెప్పడం ద్వారా అధిష్టానం ఆయనను ఈ అంశంలో ఇరకాటంలో పడేసిందనే అభిప్రాయం కూడా వ్యక్తం చేస్తున్నారు. బీసీ సీఎం వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి ఒకవైపు రాజకీయ ప్రయోజనం చేకూర్చే వ్యూహంగా కనిపిస్తున్నప్పటికీ, మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పదవికి గండంగానే భావించాల్సి వస్తుందని అంటున్నారు. పీసీసీ వ్యాఖ్యలు నిజం చేస్తూ వచ్చే ఎన్నికలకంటే ముందే ఆయనకు పదవి గండం తప్పదా అన్న చర్చ జరుగుతుంది. లేదంటే వచ్చే ఎన్నికలను బీసీ సీఎం నినాదంగా ముందుకు వెళ్తారా అన్నది వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా ఇంతకాలం రెడ్డి సామాజికవర్గ ఆధిపత్యానికి చెక్ పడనుందా అన్న చర్చ జరుగుతోంది.

రాజ్యాంగాన్ని

అపహాస్యం చేయకండి రాహుల్!

- 'ఎక్స్'లో కాంగ్రెస్ అగ్రనేతకు కేటీఆర్ పోస్ట్

హైదరాబాద్, అక్టోబరు 06 (ప్రజాతీర్పు)

'రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతుంటే..మీరు దేశమంతటా రాజ్యాంగ పరిరక్షణపై ప్రచారం చేస్తూ..ఆ రాజ్యాంగాన్ని అపహాస్యం చేయకండి' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు మంగళవారం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. 'తెలంగాణలో ముఖ్యమంత్రి కుటుంబ అవినీతిని ఆధారాలతో ప్రశ్నించినందుకే భారాస నేత

-2వ పేజీలో



ప్రజల నెత్తిన కరెంటు ఛార్జీల భారమా?

- వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన హరీశ్‌రావు



హైదరాబాద్, అక్టోబరు 06 (ప్రజాతీర్పు)

ఒకవైపు ఎల్‌నినో.. మరోవైపు నిత్యావసర ధరల పెరుగుదలతో ప్రజలు అల్లాడుతుంటే.. ప్రభుత్వం వారి నెత్తిన కరెంటు ఛార్జీల రూపేణా రూ.5,420 కోట్ల భారాన్ని మోపడం సరైంది కాదని భారాస శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో భారాస ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, బండారి లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాజీ మంత్రులు సీహెచ్ లక్ష్మారెడ్డి, కొప్పుల ఈశ్వర్ తదితరులతో కలిసి మంగళవారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో

-2వ పేజీలో

దద్దరిల్లిన ఢిల్లీ

ర్యాలీగా మొదలై ధర్నాగా ఉధృతంగా కొనసాగిన విపక్షాల ఆందోళన

- మధ్యలోనే అడ్డుకున్న పోలీసులు
- పార్లమెంట్ స్ట్రీట్‌లో బైఠాయించి ధర్నాకు దిగిన విపక్షాల కార్యకర్తలు
- బారికేడ్ ఎక్కి త్రివర్ణపతాకం చేబూని నిరసన తెలిపిన రాహుల్‌గాంధీ
- ఆకాశవాణి కార్యాలయం లోపలి నుంచి నిర్వాచన్ సదన్‌కు చేరేందుకు విఫలయత్నం
- అఖిలేశ్, అభిషేక్, సాగరికా ఘోష్ సహా పలువురు ఎంపీల అరెస్ట్..
- తర్వాత బలవంతంగా అగ్రనేతలందర్నీ అరెస్ట్ చేసిన పోలీసులు
- ఉద్రిక్తంగా మారిన 'సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా' డిమాండ్ ఉద్యమం





న్యూఢిల్లీ, అక్టోబరు 06 (ప్రజాతీర్పు)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) మాటున కోట్ల ఓట్లను రద్దుచేస్తూ ఏకపక్ష నిర్ణయాలు, వివాదాలకు కేంద్రబిందువుగా మారిన ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ తక్షణం పదవికి రాజీనామా చేయాలన్న ఏకైక ప్రధాన డిమాండ్‌తో విపక్షాల 'ఇండియా' కూటమి పార్టీలు చేపట్టిన ర్యాలీ హస్తినలో అత్యంత ఉద్రిక్తతలకు దారితీసింది. విపక్ష పార్టీల అగ్రనేతలు పార్లమెంట్ వీధిలో కదంతొక్కారు. మోదీ సర్కార్‌కు లబ్ధిచేకూరుస్తున్న జ్ఞానేశ్ ఇకనైనా గద్దె దిగాలంటూ నేతలు చేసిన నినాదాలతో దేశ రాజధాని హోరెత్తింది. భారీ సంఖ్యలో విపక్షపార్టీల కార్యకర్తలు సైతం తోడవడంతో అత్యంత సున్నితమైన పార్లమెంట్ పరిసరాలు ఒక్కసారిగా ఉద్రిక్తమయ ఉద్యమ వేదికగా మారిపోయింది. పలువురు ముఖ్య నేతలు అరెస్ట్‌లు, తర్వాత

- 2వ పేజీలో



సింగరేణి కార్మికుల సంక్షేమానికి భరోసా

- 15 రోజుల్లో పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాల పరిష్కారం
- ఏరియా ఆసుపత్రుల్లోనే మెడికల్ బోర్డులు.. కాలనీల ఆధునికీకరణ
- గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్.. కార్మికుల భద్రతపై రాజీ వద్దు
- సింగరేణి కార్మికుల సమస్యలపై సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్టోబర్ 6 (ప్రజాతీర్పు)

సింగరేణి బొగ్గు గని కార్మికులు, వారి కుటుంబాలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కార్మికుల ఉద్యోగ, వైద్య, నివాస, ఆరోగ్య సమస్యలతో పాటు సింగరేణి ప్రాంతాల అభివృద్ధిపై సమగ్రంగా దృష్టి సారించారు. మంగళవారం ప్రజాభవన్‌లో సింగరేణి ప్రాంత మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, పలువురు ఎమ్మెల్యేలు, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌తో పాటు సింగరేణి ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఆర్డర్లతో పాటు వాటికి సంబంధించిన లీగల్ ప్రక్రియను 15 రోజుల్లో

- 2వ పేజీలో

సింగరేణి కార్మికుల సంక్షేమానికి భరోసా

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు అందించాలని భట్టి అధికారులను ఆదేశించారు. డిపెండెంట్ ఉద్యోగుల పేర్ల మార్పులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు 136 నుంచి గరిష్టంగా 170 మంది సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన సింగరేణి అధికారుల కమిటీ సిఫార్సుల ఆధారంగా తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వరకు ప్రయాణించాల్సిన అవసరం లేకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెలా నిర్ణీత రోజున మెడికల్ బోర్డు సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. అక్కడే వీలైనంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

కరోనా సమయంలో లేదా ఇతర స్థానిక కారణాలతో విధులకు హాజరు కాలేక ఉద్యోగాల నుంచి తొలగించబడిన కార్మికులను వన్‌టైం ఆప్షన్ కింద తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అదే సమయంలో విధులకు హాజరు కాకుండా సమ్మెలకు పిలుపునిచ్చిన లేదా సమ్మెల్లో పాల్గొన్న అధికారులపై, నాయకత్వం వహించిన వారిపై నాన్ మెయింటెనెన్స్ ఆఫ్ డ్యూటీస్ కింద హెచ్చరిక జారీ చేయాలని సూచించారు. సింగరేణికి కేటాయించిన భూముల్లో 5,774 ఎకరాలను సంస్థ తిరిగి రెవెన్యూ శాఖకు అప్పగించిందని సమావేశంలో వివరించారు. ఇందులో 4,500 ఎకరాలను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పేదలకు పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. మిగిలిన సుమారు 1,250 ఎకరాల్లో జీవో నంబర్ 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని భట్టి ఆదేశించారు. సింగరేణి అధికారులు, జిల్లా కలెక్టర్‌తో కూడిన కమిటీ ఆక్రమణలో ఉన్న నివాసితుల ప్రాథమిక జాబితాను రూపొందించాలని, స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించి అర్హులైన లబ్ధిదారుల సమగ్ర జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియను ఒక నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సింగరేణికి చెందిన భూముల్లో ఇప్పటివరకు మైనింగ్ చేయని ప్రాంతాలను గుర్తించి కార్మికులు, ఉద్యోగుల ఇళ్ల నిర్మాణానికి లేఅవుట్లు సిద్ధం చేయాలని భట్టి సూచించారు. నెహ్రూ హౌసింగ్ కాలనీల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. శిథిలమైన డి–టైప్ క్వార్టర్లను తొలగించి వాటి స్థానంలో అన్ని వసతులతో ఆధునిక క్వార్టర్లను నిర్మించాలని చెప్పారు. సింగరేణి కాలనీలన్నింటినీ ఆధునికీకరించాలని, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ, విద్యుదీకరణ, పారిశుధ్యం, మంచినీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. కాలనీల్లో మురుగు శుద్ధి కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు.

సింగరేణి ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయాలని భట్టి ఆదేశించారు. సాధారణ కార్మికుడు కూడా ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందేలా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అవసరమైతే వైద్యుల వేతనాలు, పరిహారాలను పెంచి నిపుణులైన వైద్యులను నియమించాలని చెప్పారు. అత్యవసర వైద్యం కోసం కార్డియాక్, క్యాథ్‌ల్యాబ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. బొగ్గు గనులు, ఓవర్ బర్డెన్ డంప్‌ల నుంచి వెలువడే దుమ్ము కారణంగా ప్రాంతీయ ప్రజల్లో క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని పలు అధ్యయనాలు సూచిస్తున్న నేపథ్యంలో సింగరేణి పరిధిలోని పాత జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామానికి వెళ్లి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని భట్టి ఆదేశించారు. సింగరేణి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలను సోలరైజ్ చేయాలని సూచించారు. సింగరేణి పరిధిలోని ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని భట్టి ఆదేశించారు. రామగుండంలో సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు భట్టి విక్రమార్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు సింగరేణి నుంచి భూమి కేటాయించాలని, అందుకు ప్రత్యామ్నాయంగా రెవెన్యూ శాఖలోని నిరుపయోగ గుట్టల భూములపై నివేదిక ఇవ్వాలని సూచించారు. సింగరేణి కార్మికులకు భద్రతా పరికరాలు అత్యంత కీలకమని పేర్కొంటూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా సేఫ్టీ కిట్లు పంపిణీ చేయాలని భట్టి ఆదేశించారు. కార్మికుల భద్రత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు సూచించారు. సింగరేణి ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే కార్మికులందరికీ సంబంధించిన ఆదాయపన్నును కూడా సంస్థే ప్రభుత్వానికి చెల్లించాలని భట్టి ఆదేశించారు. సత్తుపల్లి, భూపాలపల్లి ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు ఆయా నియోజకవర్గాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల నిర్మాణానికి సింగరేణి సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని సూచించారు. కార్మికులు, వారి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఆధునిక కాలనీలు, మెరుగైన వైద్యం, సురక్షితమైన పని వాతావరణం, విద్యా––తాగునీటి సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

దద్దరిల్లిన ఢిల్లీ

(మొదటి పేజీ తరువాయి)

విడుదలతో విపక్షాల ర్యాలీ ఆద్యంతం ఉద్రిక్తంగా సాగింది. నూతన ఓటర్లు సమర్పించాల్సిన ఫారమ్6కు అనుబం ధంగా ఈసీ తీసుకొచ్చి?చన డిక్లరేషన్‌కు తాము ఎలాంటి అనుమతి ఇవ్వలేదు అని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసిన మరుసటి రోజే 'ఇండియా' కూటమి పార్టీలు ఢిల్లీ వేదికగా ఉద్యమాన్ని ఉధృతంచేయడం గమనార్హం.

పార్లమెంట్ నుంచి ఆరంభమై..

మంగళవారం ఉదయం 10.30 గంటలకు పార్లమెంట్ ప్రధాన భవనం మకర ద్వారం వద్ద కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన, సీపీఐ, సీపీఎం తదితర విపక్ష 'ఇండియా' కూటమి పార్టీల లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఒక్కచోటకు చేరి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం 'నిర్వాచన్ సదన్'కు ర్యాలీగా బయల్దేరారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఒబ్రియాన్, సాగరికా ఘోష్, సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ ఇలా దాదాపు 300 మంది ఎంపీలు ర్యాలీగా బయల్దేరారు. ఆర్ఎస్ఎస్ ఆహార్యంలో ఉన్న జ్ఞానేశ్ కటౌట్‌లను ప్రదర్శిస్తూ 'ఓటు దొంగలు గద్దె దిగాలి', 'ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడం ఆపండి' అంటూ ఈసీ, కేంద్రప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. కూటమిలోలేని బిజూ జనతాదళ్ పార్టీ ఎంపీలు సైతం ర్యాలీలో పాల్గొనడం విశేషం.

మధ్యలోనే అడ్డగింత.. వాగ్వాదం..

నేతలు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్తుండగా పావు కిలోమీటర్ ముందుకెళ్తే ఎలక్షన్ కమిషన్ హెడ్‌ఆఫీస్ వస్తుందనగా నేతలు నీతి ఆయోగ్ కార్యాలయం వద్దకు రాగానే బారికేడ్లు అడ్డంగాపెట్టి వారిని పోలీసులు అడ్డగించారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. పలువురు నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బారికేడ్లను నెట్టేసి ముందుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు కొందరు నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో రాహుల్ బారికేడ్‌ను ఎక్కేశారు. త్రివర్ణ పతాకం చేతబూని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేశారు. తోటి ఎంపీలు సైతం ముక్తకంఠంతో నినదించడంతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. తర్వాత నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ర్యాలీని కొనసాగనివ్వాలని డిమాండ్‌చేశారు. "జ్ఞానేశ్ జీ ఇప్పటికే ఎన్నికల వ్యవస్థను నాశనంచేశారు. చేసింది చాలు. ఇకనైనా రాజీనామా చేయండి" అని ఇదే సమయంలో రాహుల్ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌పెట్టారు.నేతలంతా బైఠాయించడంతో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పోలీసులు వెంటనే ఎస్పీ చీఫ్ అఖిలేశ్, ఓబ్రియాన్, అభిషేక్ బెనర్జీ, సాగరికా ఘోష్, మహువా మొయిత్రా, కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి, సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ సహా పలువురు ఎంపీలను నిర్బంధించి బస్సుల్లోకి ఎక్కించారు. అయితే బస్సులు కొంతదూరం కదిలినా చుట్టూతా కార్యకర్తల నుంచి తీవ్రస్థాయిలో ప్రతిఘటన ఎదురవడంతో నేతలను విడిచిపెట్టారు. ఇదే సమయంలో ప్రియాంకాగాంధీ ఎలాగోలా బస్సు నుంచి బయటపడి తిరిగి ధర్నాలో కూర్చున్నారు.

50 మంది ఎంపీలు సహా 250 మంది అరెస్ట్

చెట్టు కింద దాదాపు తొమ్మిది గంటలపాటు కొనసాగిన ధర్నాను రాత్రి వేళ పోలీసులు హఠాత్తుగా భగ్నంచేశారు. ఢిల్లీ పోలీసులు ఒక్కసారిగా పెద్దసంఖ్యలో చుట్టుముట్టి కీలక నేతలందర్నీ లాక్కెళ్లి పోలీస్ వ్యాన్లు, బస్సుల్లోకి ఎక్కించారు. రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా, కె.సురేశ్, అమరీందర్ సింగ్ రాజా వారింగ్, చరణ్‌జీత్‌సింగ్ ఛన్నీ, దీపేందర్ హూడా, ప్రణీతి షిండే, వర్షా గైక్వాడ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ, మనీశ్ ఛాత్రా తదితర నేతలందరిన్నీ నిర్బంధంలోకి తీసుకున్నారు. దీంతో అక్కడే ఉన్న విపక్ష పార్టీల మద్దతుదారుల నుంచి ప్రతిఘటన ఎదురైంది.50 మంది ఎంపీలుసహా మొత్తంగా 250 మందిని అరెస్ట్‌చేశారు. రాహుల్‌ను కింగ్స్‌వే క్యాంప్ న్యూ పోలీస్‌లైన్స్ స్టేషన్‌కు తరలించారు. ఇతర నేతలను వేర్వేరు వాహనాల్లో అక్కడి నుంచి వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. విడుదలైన ప్రియాంక తర్వాత రాహుల్‌ను నిర్బంధించిన పోలీస్‌స్టేషన్‌కు వచ్చి గేటు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. 2 గంటల నిర్బంధం తర్వాత రాహుల్‌సహా నేతలందర్నీ విడిచిపెట్టారు. నేతల అరెస్ట్‌పై విపక్ష పార్టీలు అభ్యంతరం వ్యక్తంచేశాయి. అయితే ధర్నా నుంచి డీఎంకే, ఆప్ పార్టీలు దూరంగా ఉండిపోయాయి.అపాయింట్ కోసం లేఖ రాశాకే, సీఈసీని కలిసేందుకే ర్యాలీగా వెళ్లామని ఎంపీలు చెబుతుండగా ముందస్తు అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రందాకా ఎలాంటి అభ్యర్థన రాలేదని ఈసీ వర్గాలు స్పష్టంచేశాయి. పార్లమెంట్ అనుబంధ భవనంలో 240 మంది ఎంపీలు తమతో భేటీకి సిద్ధంగా ఉన్నట్లు పోలీసుల నుంచి సమాచారం అందిందని, ఇలాంటి భేటీకి ఈసీ నిబంధనలను ఒప్పుకోవని ఈసీ పేర్కొంది. ముందస్తు అనుమతితో ఈసీ కార్యాలయంలోనే రాజకీయపార్టీల ప్రతినిధులతో ఎలక్షన్ కమిషనర్లు భేటీ అయ్యేందుకే నిబంధనలు అనుమతిస్తాయని ఈసీ ఆ ప్రకటనలో పేర్కొంది. ధర్నాను బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా కొత్త 'వీధి నాటకం'గా అభివరి?ణంచారు.

రహదారి నుంచి ఆకాశవాణిలోకి..

ఎంపీలందరినీ పోలీసులు నిర్బంధించే అవకాశం ఉండటంతో రాహుల్, ప్రియాంక, దీపేందర్ హూడా తదితర ఎంపీలు మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో వెంటనే ఎదురుగా ఉన్న ఆకాశవాణి(ఆలిండియా రేడియో కార్యాలయం) ప్రాంగణంలోకి పరుగెత్తారు. మూడో నంబర్ గేటు వద్ద ఉన్న రిసెప్షన్ ఏరియా నుంచి సమీపంలో ఉన్న ఎలక్షన్ కమిషన్ భవనంలోకి వెళ్లేందుకు ప్రయతి? నంచారు. కానీ అక్కడే ఉన్న పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. అయినాసరే రాహుల్, ప్రియాంక, తదితరులు లోపలికి చొరబడ్డారు. తర్వాత కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా, ప్రణీతి షిండే, చరణ్‌జీత్ సింగ్ ఛన్నీ, సేవాదళ్ చీఫ్ బీవీ శ్రీనివాస్ తదితరులూ లోపలికొచ్చారు. నాలుగో నంబర్ గేటు సమీప భారీ మర్రిచెట్టు కింద నేతలంతా భైఠాయించి ధర్నా కొనసాగించారు. వెంటనే అక్కడికొచ్చి?చన పోలీసు ఉన్నతాధికారులు నేతలకు ధర్నా విరమించాలని నచ్చజెప్పారు. ధర్నా చేసుకునేందుకు ప్రత్యామ్నాయ ప్రాంతం చూపిస్తే అక్కడికే వెళ్తామని నేతలు తెగేసిచెప్పారు. "ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇక్కడి నుంచే పోరాటం కొనసాగిస్తాం. ఎన్‌డీఏ సర్కార్ ప్రజాస్వామ్యవ్యతిరేక నిర్ణయాలు అమలుచేస్తోంది.

ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భాగవత్, జ్ఞానేశ్ వీళ్లలో ఎవరినీ వదిలిపెట్టేది లేదు. కూటమి ఎంపీలతో ఎన్నికల సంఘం భేటీకి ఒప్పుకునేదాకా మేం వెనక్కితగ్గం" అని రాహుల్ మీడియాతో అన్నారు. మధ్యాహ్నం హఠాత్తుగా కాంగ్రెస్ ముఖ్యనేతలంగా లోపలికిరావడంతో ఆలిండియా రేడియో ఉద్యోగులంతా ఒక్కసారిగా ఆశ్చర్యంతో బయటకు పరుగెత్తారు. రాహుల్‌తో సెల్ఫీలు దిగారు. కొందరు కిటికీల నుంచి తొంగిచూస్తూ, మరికొందరు గోడలెక్కి మరీ నేతల ధర్నాను చూసేందుకు ఎగబడ్డారు. వాళ్లను పోలీసులు వారించారు. ధర్నాచేస్తున్న నేతలు నేలపై కూర్చునేందుకు చాపలు, దుప్పట్లు, ఆరుబయట దోమలు కుట్టకుండా మస్కిటో క్రీమ్‌లు, తినేందుకు చిరుతిండ్లు, తాగడానికి నీరు కార్యకర్తలు ఆగమేఘాల మీద ఏర్పాటు చేశారు.



వాహనదారుల చలాన్ల బకాయిలు రూ.925 కోట్లు

'సుప్రీం' ఆదేశాలతో కఠిన కార్యాచరణకు రవాణాశాఖ సిద్ధం

హైదరాబాద్: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనల్ని పాటించేలా చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ కఠిన కార్యాచరణకు సిద్ధమవుతోంది. పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాల రవాణాశాఖలను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల సమాచారాన్ని అధికారులు అధ్యయనం చేస్తున్నారు. రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వాహనదారులకు నిత్యకృత్యంగా మారుతోంది. 2024 జనవరి 1వ తేదీ నుంచి 2026 ఆగస్టు 15 వరకు..కేవలం 32 నెలల వ్యవధిలో నమోదైన ప్రమాదకర ఉల్లంఘనల సంఖ్యే ఏకంగా 3.7 కోట్లు. అంటే నెలకు సుమారు 12 లక్షలు..రోజుకు 39,400..నిమిషానికి 27 ఉల్లంఘనలు నమోదయ్యాయి.

75% పెండింగ్‌లోనే!

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు విధించిన ఈ–చలాన్లలో దేశవ్యాప్తంగా వాహనదారులు చెల్లించాల్సిన బకాయిలు రూ.20 వేల కోట్లు కాగా వీటిలో తెలంగాణలో గడిచిన 32 నెలల బకాయిలే రూ.1332.42 కోట్లుగా ఉన్నట్లు సమాచారం. ఇందులో 25 శాతమే చెల్లించగా 75 శాతం(రూ.925.77 కోట్లు) చలాన్ల మొత్తం బకాయిగా ఉంది. దీన్ని విద్యుత్ బిల్లుల్లో కలపాలని 'సుప్రీం' ఆదేశించగా..రాష్ట్రంలో బకాయిల వసూలుకు ఏం చేయాలో ప్రభుత్వంతో చర్చించాలని రవాణాశాఖ భావిస్తున్నట్లు సమాచారం.

ఏటికేడు పెరుగుతున్న ఉల్లంఘనలు

మితిమీరిన వేగం, సిగ్నళ్ల దగ్గర ఆగకుండా దూసుకెళ్లడం, హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, రాంగ్‌సైడ్‌లో దూసుకెళ్లడం..డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వినియోగించడం ఇలా ప్రమాదాలకు దారితీసే ట్రాఫిక్ ఉల్లంఘనలు రాష్ట్రంలో ఏటికేడు భారీగా పెరుగుతున్నాయి. 2024లో ఈ తరహా ప్రమాదకర ఉల్లంఘనలపై 1,17,50,284 చలాన్లు నమోదు కాగా.. 2025లో 1,58,52,113 చలాన్లు జారీ అయ్యాయి. 2026లో జనవరి 1 నుంచి ఆగస్టు 15 నాటికే 1,01,63,600 చలాన్లు నమోదయ్యాయి. ఈ పెరుగుదల ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేవలం చలాన్లకే పరిమితం కాకుండా డ్రైవింగ్ లైసెన్స్‌లపై కూడా చర్యలు తీసుకుంటున్నట్లు రవాణాశాఖ వర్గాలు చెబుతున్నాయి. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు మొత్తం 14,725 డ్రైవింగ్ లైసెన్సులు సస్పెండ్ అయ్యాయి. అందులో పోలీసులు సిఫార్సు చేసినవి 12,398 ఉన్నాయి.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేయకండి రాహుల్!

(మొదటి పేజీ తరువాయి)

మన్నె క్రిశాంక్‌ను అరెస్టు చేశారు. మీరేమో దిల్లీలో రాజ్యాంగ పరిరక్షణ గురించి ఉపన్యాసాలు చేస్తుంటారు. మీరు ఎవరిపైనైనా నిరాధార ఆరోపణలు చేయొచ్చు కానీ..మా నాయకుడు ఆధారాలతో ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తారా? ఇకనైనా తెలంగాణలో మీ పార్టీ ముఖ్యమంత్రి అప్రజాస్వామిక పాలనను నియంత్రణలో పెట్టండి' అని కేటీఆర్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

కానిస్టేబుల్ వైద్య ఖర్చుల్ని నేనే భరిస్తా: కేటీఆర్

ఈనాడు, హైదరాబాద్: విధి నిర్వహణలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై..సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెదక్ టౌన్ కానిస్టేబుల్ దావసోత్ శంకర్ వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని తానే భరిస్తానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఆయన పూర్తిగా కోలుకునే వరకు వారి కుటుంబానికి అండగా ఉంటామని మంగళవారం 'ఎక్స్'లో ప్రకటించారు. 'కనీసం ఈ ఘటన తర్వాతైనా..కష్టపడి పనిచేసే సాధారణ పోలీసుల దుస్థితిపై ప్రభుత్వం కళ్లు తెరుస్తుందని ఆశిస్తున్నా' అని పేర్కొన్నారు.

ప్రజల నెత్తిన కరెంటు ఛార్జీల భారమా?

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. "దసరా, దీపావళి పండగల వేళ ప్రజలకు శుభవార్త చెప్పాల్సిన ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడం దారుణం. విద్యుత్ కొనుగోళ్లకు వెచ్చించిన సొమ్మును వినియోగదారుల నుంచే వసూలు చేయాలనుకోవడం ఎంతవరకు సమంజసం? బషీర్‌బాగ్ కాల్పులు జరిగి 26 ఏళ్లు అయింది. ఆ కాల్పుల ఘటన చూసి.. కరెంట్ కష్టాలకు చరమగీతం పాడాలని.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావాలని.. తన పదవులకు కేసీఆర్ రాజీనామా చేసి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. కేసీఆర్.. అధికారంలోకి రాగానే విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2016-17 నుంచి 2021-22 వరకు ట్రూ-అప్ ఛార్జీలు రూ.12,718.40 కోట్లు వేయాలని ఈఆర్సీ చెప్పినా.. ఆ భారాన్ని వినియోగదారులపై మోపేందుకు అనుమతించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది. ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడంలో రేవంత్ సర్కారు విఫలమైంది. ప్రభుత్వం.. నిర్లక్ష్యంతో విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టి.. ఆ భారాన్ని ప్రజలపై వేస్తోంది. దీన్ని భారాస తీవ్రంగా ఖండిస్తోంది. ప్రభుత్వం ఈ నిర్ణయం నుంచి వెనక్కు తగ్గాలి. లేకపోతే.. పెద్దఎత్తున ప్రజాఉద్యమానికి శ్రీకారం చుట్టాలని భారాస అధినేత కేసీఆర్ నిర్ణయించారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ పోరాటంలో కలిసి రావాలని సీపీఐ, సీపీఎంలను కోరుతున్నామని తెలిపారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ముగ్గురి ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించారు. అలహాబాద్ మాతృ హైకోర్టుకే చెందిన జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయ ఢిల్లీ హైకోర్టు సీజేగా విధులు నిర్వర్తించారు. జార్ఖండ్ మాతృ హైకోర్టుగా ఉన్న జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందారు. ప్రమాణ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, పలు హైకోర్టుల అధికారులు పాల్గొన్నారు.

ముగ్గురికి చేరిన మహిళా ప్రాతినిధ్యం

జస్టిస్ సునీతా అగర్వాల్ చేరికతో సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తుల సంఖ్య మూడుకు చేరుకుంది. ఇప్పటికే సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తులు జస్టిస్ నాగరత్న, జస్టిస్ వి.మోహన ఉన్నారు. జస్టిస్ నాగరత్న 2027లో సీజేఐ అవుతారు. అయితే సీజేఐగా ఆమె పదవీకాలం దాదాపు నెల రోజులు ఉంటుంది.

ఎస్ఎంఈలకు గ్రోత్ ఫండ్..

రవాణాకు మాస్టర్‌ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షతన కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో సమగ్ర ప్రణాళిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ(ఐటీఎల్ఏ) పేరిట ప్రత్యేక సంస్థ (ఎస్పీవీ) ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. తయారీ, సేవా, సాంకేతిక, ఆవిష్కరణల రంగాల్లోని చిన్న, మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి మూలధనాన్ని(గ్రోత్ క్యాపిటల్) సమకూర్చడమే లక్ష్యంగా ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్‌ను తీసుకొచ్చారు. 2026––27 కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటన మేరకు ఈ నిధికి రూపకల్పన చేశారు. వివిధ రవాణా మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య ఉన్న సమన్వయ లోపాన్ని నివారించి, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు అపెక్స్ సంస్థగా 'ఐటీఎల్ఏ'ను ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ తరహాలో ఏర్పాటు చేయబోతున్నారు. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, షిప్పింగ్, పౌర విమానయానం, జలమార్గాలు, కోస్టల్ షిప్పింగ్, పట్టణ రవాణాను కలుపుతూ పదేళ్ల భవిష్యత్ ప్రణాళికతో సమగ్ర 'నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ మాస్టర్ ప్లాన్'ను ఐటీఎల్ఏ సంస్థ తయారు చేస్తుంది.

మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ తీర్మానం ఆమోదం

ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర మంత్రివర్గం అభినందనలు తెలియజేసింది. 2001 అక్టోబర్‌లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజా నాయకుడిగా ఆయన అందిస్తున్న సేవలను కొనియాడింది. ఈ మేరకు మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ మంగళవారం కేబినెట్ భేటీలో ఒక ప్రత్యేక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్యమంత్రి స్థాయి నుంచి ప్రధాని స్థాయి వరకు మోదీ నాయకత్వ పటిమ ఏమాత్రం చెక్కుచెదరలేదని ఉద్ఘాటించారు.


సమీక్షలతో కాలయాపన...

నిర్వాసితులతో చెలగాటం

చర్చలు జరిపి పరిహారాలు ఇచ్చారా సరే, లేదంటే ఆందోళన చేయడానికైనా సిద్ధం

హుస్నాబాద్ అక్టోబర్ 06 రవీందర్ ప్రజా తీర్పు

సమీక్షలతో కాలయాపన చేస్తూ నిర్వాసితులతో చెలగాటమాడుతున్నారని భూ నిర్వాసితుడు బద్దం శంకర్ రెడ్డి మండిపడ్డారు. ఎలక్షన్ల ముందు నెల రోజుల్లో నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి మూడు సంవత్సరాలు గడిచినా, మాకు పరిహారాలు ఇవ్వలేదని అన్నారు. వేలమంది రైతులకు ఉపయోగపడుతుందని మా ఇండ్లు, భూములు త్యాగం చేస్తే నేటికీ పరిహారాలు ఇవ్వకుండా, మమ్మల్ని పట్టించుకోకపోవడం అత్యంత శోచనీయం అని చెప్పారు. ఇప్పటికీ నీటిపారుదల శాఖ మంత్రి తోని కలెక్టర్లతోని మూడు, నాలుగు సార్లు సమీక్షలు నిర్వహించి గౌరవెల్లి రిజర్వాయర్ పూర్తి చేయడానికి స్పెషల్ ఫోకస్ పెడుతున్నామని చెప్పడమే తప్పితే ఎన్నిసార్లు ఫోకస్ పెట్టినా ఆ ఫోకస్ మరి ఇక్కడి వరకు ఎందుకు రావడం లేదు మాకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిర్వాసితులు ధర్నాలు నిర్వహించినప్పుడు ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ మా శిబిరానికి వచ్చి నిర్వాసితులు అన్ని కోల్పోతున్నందున ఎకరానికి రూ.30 లక్షలు ఇవ్వాలని అందరికీ చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని మాట్లాడి, నేడు మూడు సం,, రాలు గడిచినా మమ్మల్ని పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని తెలియజేశారు. పదిమంది రైతులకు చెందిన కేవలం 30 ఎకరాల భూములు అందులో ఉన్న కట్టదాలు బావులకు పరిహారం ఇవ్వలేక కొంతమంది తప్పిపోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వలేక మూడు



సంవత్సరాలుగా ప్రాజెక్టు పనులను పక్కనపెట్టారు. నిర్వాసితులకు ఇవ్వవలసిన పరిహారాలు ఇస్తే అన్ని కేసులు వాపస్ తీసుకుంటామని చెప్పిన పర్యావరణ అనుమతులు కావాలని ఇన్ని కోట్ల బడ్జెట్ అన్ని కోట్ల బడ్జెట్ అంటూ ప్రాజెక్టు పూర్తి చేయకుండా కింది రైతులకు నీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. 21-7-2026 న వచ్చిన సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి పర్యావరణ అనుమతుల కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది కాని అంత సులభంగా అనుమతులు వచ్చే అవకాశం లేదు.అట్టి కోర్టు తీర్పును రద్దు చేయాలని లేదా పునః సమీక్షించాలని మేము సుప్రీం కోర్టు లో క్యూరేషన్ పిటిషన్ వేశాము. ఇప్పటికైనా నిర్వాసితులతో చర్చలు జరిపి మాకు ఇవ్వవలసిన పరిహారాలు ఇచ్చి ప్రాజెక్టు పూర్తి చేసి కింది రైతులకు నీళ్లు ఇవ్వాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి గుడాటిపల్లి నిర్వాసితులు సిద్దంగా ఉన్నారని బద్దం శంకర్ రెడ్డి తెలిపారు.



మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి ప్రోత్సాహం

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 6

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం ద్వారా రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేత జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే, దరూర్ గ్రామాలకు చెందిన ముస్లిం మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం 2025--26 కార్యక్రమంలో భాగంగా స్వయం ఉపాధి కల్పన నిమిత్తం మంజూరైన చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మోతే గ్రామానికి చెందిన షేక్ బీబీ, భర్త షేక్ బికారీ బాషాకు కిరాణా షాపు ఏర్పాటు చేసుకునేందుకు, దరూర్ గ్రామానికి చెందిన షబానా, భర్త షేక్ అహ్మద్కు టైలరింగ్ బోటిక్ ఏర్పాటు చేసుకునేందుకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మైనారిటీ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. సంపన్న దేశాలలో సైతం ప్రభుత్వం అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు అని,స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలీ అని ప్రభుత్వ సహకారం ఉంటుందని అన్నారు. మహిళా సాధికారికత,ఆర్థిక అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యం లో ఆర్ సెటి ద్వారా మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసవి,పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు,సర్పంచ్ మహేష్,నాయకులు ములసపు మహేష్, మతులాపురం శేఖర్,సంజీవ్,రఘు, సంబంధిత అధికారులు, నాయకులు, మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌ను పరామర్శించిన పోతుల వినోద్ యాదవ్

(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి) అక్టోబర్ 06

మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ ఇటీవల కాలు శస్త్రచికిత్స (సర్జరీ) చేయించుకున్నారు. ఈ సందర్భంగా 186 మౌలాలి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ప్రేమ్‌లు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవా స్ఫూర్తితో మహేందర్‌రావు జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 6



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ సాల్వాజీ మహేందర్‌రావు జన్మదిన వేడుకలను తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ జాన్సీరాణి, కాంగ్రెస్ నాయకులు శంకర్‌గౌడ్, షేక్ మోమిన్‌అలీ, నవీన్ పటేల్, కటికల మల్లేష్, ప్రభాకర్, జైన సాంబయ్య, మాస వెంకటస్వామి, దుర్గం మహేందర్, కామని శ్రీనివాస్, కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకన్న, మద్దికుంట చందు, పుట్ట శ్రీను, బండి పోషం తదితరులు పాల్గొన్నారు. పలువురు సీనియర్, మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని సాల్వాజీ మహేందర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌జీఎఫ్ అండర్-19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ఎల్లారెడ్డిపేట, ప్రజా తీర్పు) అక్టోబర్ 6



ఎల్లారెడ్డిపేటకు చెందిన సాల్వల రాజు కుమారుడు,సాల్వల క్రాంతి కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు.ప్రతిభ కనబరిచిన క్రాంతి ఎస్‌జీఎఫ్ అండర్--19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యాడు. ఈ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఈ నెల 9, 10, 11 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్నారు. జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థి క్రాంతికి కళాశాల అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలి





- ఎస్ఆర్ఆర్ లో అలరించిన 'బిజ్ నోవా' ఫ్రెషర్స్ పార్టీ సంబరాలు

(జక్కుల శ్రీకాంత్, కరీంనగర్ , ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 06

కరీంనగర్ లోని స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ డిగ్రీ కళాశాలలోని కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ రెండవ,మూడవ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'బిజ్ నోవా' పేరుతో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ పార్టీ సంబరాలు అలరించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగం ఉపాధి నైపుణ్యాలను అందించే వివిధ అధునాతన కోర్సులను ప్రవేశపెట్టిందని, మంచి విషయ పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకొని, ఒక ప్రణాళిక, శ్రమ, పట్టుదల, కృషితో జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులను కోరారు. కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య మాట్లాడుతూ కామర్స్ మరియు బిబి విద్యార్థులకు అపార



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని అత్యున్నత ఉద్యోగాన్ని సాధించాలని కోరారు. కళాశాలలో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా స్థిరపడి, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఇటీవల? ప్రవేశపెట్టిన బీకాం రిటైల్ ఆపరేషన్స్, బీకాం బిఎఫ్ఎస్ఐ వంటి ఏఈడిపి కోర్సు విద్యార్థులకు అప్రెంటిషిప్ ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాపార వాణిజ్య పారిశ్రామిక, బ్యాంకింగ్ భీమా వంటి సేవల రంగాలలో కామర్స్ విద్యార్థులకు అపార ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నృత్యాలు, పాటలు స్కిట్స్ ర్యాంపు వాకులతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి నితిన్, టిజిసిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, కామర్స్ విభాగాధిపతి టి రాజయ్య , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, జే ఉమారాణి, అటనామస్ సమన్వయకర్త మరియు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి ఐక్యూఏసి సమన్వయకర్త హర్ జ్యోత్ కౌర్ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ బి చంద్రశేఖర్, డాక్టర్ నీలం శ్రీనివాసులు, ఎం ఆంజనేయులు , డాక్టర్ కొమురా రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ ఆర్ రామకృష్ణ డాక్టర్ అర్జున్, డాక్టర్ బి నరేష్, అరవింద్, ఎం శిరీష, డాక్టర్ ఎస్ ఐలయ్య, మల్లేశం, పూర్ణచందర్, ఎం శిరీష, గౌతమి, రాజు, మమత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



బీసీలపైముమ్మాటికి ' దాసరి 'ప్రేరేపిత దాడులే

- అవి వ్యక్తిగత దాడులు కాదు,బీసీ సమాజం పైనే దాడులు
- ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు ఉప సంహరించు కోవాలి
- దాడులను ఖండించిన నాలుగు బీసీ సంఘాల సంయుక్త ప్రకటన

పెద్దపల్లి, అక్టోబర్ 06 ప్రజాతీర్పు ప్రతినిధి)

పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ బీసీల సమావేశంలో బీసీలపై జరిగిన దాడులు మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రేరేపిత దాడులేనని నాలుగు బీసీ సంఘాలు సంయుక్తంగా ఖండించాయి. మంగళవారం పెద్దపెల్లి ఆర్కే గార్డెన్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బహుజన ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తాడూరు శ్రీమన్నారాయణ తో పాటు పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కందుల సదాశివ్ .రాష్ట్ర జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిని రాజేశం లు దాసరి మనోహర్ రెడ్డి వ్యవహార శైలిపై మండిపడ్డారు. మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి బీసీలపై ప్రేరేపిత దాడులే కాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును బీసీలపై నమోదు చేయాలని పెద్దపల్లి పోలీసులపై ఒత్తిడి చేయడం బీసీలపై దాసరి అక్రోషం ఎంత ఉందో తెలుస్తుందని వారన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు దాసరి మనోహర్ రెడ్డి వ్యక్తులే నమోదు చేశారు కాబట్టి సంబంధిత కేసును మనోహర్ రెడ్డి ఉపసరించుకోవాలని వారు డిమాండ్ చేశారు .బీసీలపై పెట్టిన కేసులు ఉపా సంహరించుకునే వరకు జిల్లాలో బీసీ ఉద్యమాలను లేవదీస్తామని నాలుగు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సంయుక్తంగా పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ బిసి సమావేశమైనప్పటికీ జరిగిన సంఘటన బీసీ సమాజంపై దాడి చేసినట్లుగా ఉందని వారన్నారు. భవిష్యత్తులో ఆయా రాజకీయ పార్టీల ఆధిపత్య వర్గాల వారు బీసీలపై ప్రేరేపిత దాడులు చేస్తే వారికి రాజకీయ జీవితాలకు బొంద పెట్టడం ఖాయమని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలపై దాడులను నిరసిస్తూ బీసీ రక్షణ చట్టం తేవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని ఈ సమావేశం ద్వారా డిమాండ్ చేశారు. బీసీ సమావేశంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ ఎస్సి నాయకులు మనోహర్ రెడ్డి కుట్రలో భాగంగా బిసి వర్గాల వ్యక్తులపై కేసులు పెట్టడం ఎస్సీ బీసీల మధ్య ఉన్న సోదర భావాన్ని విడదీయడానికే అని వారు పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెరుగుతున్న బీసీ భావజాలం సహించలేకనే ఆధిపత్య కులాల రాజకీయ నేతలు కుట్రలో భాగంగానే కావాలనే హింసాత్మక దాడులకు ఉసిగొలుపుతున్నారని వారు అన్నారు. బీసీ సమాజం ఆధిపత్య కులాల కుట్రలను భగ్నం చేస్తూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. బీసీల మధ్యన ఐక్యత చెడ కొట్టడానికి కులాల మధ్యన చిచ్చు రేపుతున్న వారిపై బీసీ సమాజం సూక్ష్మ దృష్టితో ఆలోచించి వారి కుట్రాలను భగ్నం చేయాలని పిలుపునిచ్చారు ఆధిపత్య వర్గాల వారి ఉచ్చులో పడి కనీసం కనీస విశ్లేషణ లేకుండా మనం తీసుకునే నిర్ణయాలు మన బీసీల భవిష్యత్తును అందాకారములో నెడుతున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల బీసీ నేతలైన మ్యాడగోని శ్రీనివాస్,కందుల అశోక పటేల్, చర్లపల్లి సురేష్ గౌడ్, శంకర్ గౌడ్ ,రాజేందర్, సురేష్, బొల్లం భూమేష్, సురేష్ విశ్వకర్మ .మహేష్, బొడ్డుపల్లి లక్ష్మణ్, తదితర బీసీ సంఘాల ప్రతిదులు లతోపాటు 11 వివిధ కుల సంఘాల పరిధిలో పాల్గొన్నారు.

మెకానిక్ క్రిష్ణ అకాల మరణం టూ వీలర్ సంఘానికి తీరనిలోటు

కరీంనగర్ , అక్టోబర్ 6 (ప్రజాతీర్పు ప్రతినిధి)



కరీంనగర్ ఆల్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ సభ్యుడైన బూర్ల కృష్ణ అకాల మరణము ఆల్ టూ వీలర్స్ మెకానిక్ల సంఘానికి తీరని లోటనీ కరీంనగర్ కమిటీ అధ్యక్షులు తిప్పర్తి శ్రీనివాస చారి అన్నారు సంఘంలోచాలా చురుకుగా ఉండే సీనియర్ మెకానిక్ ప్రమాదంలో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ సంతాప సభ లో ఆల్ టూ వీలర్స్ మెకానిక్ల సంఘశీ ఉపాధ్యక్షులు ఎస్టి అఫ్రోజ్ ఉపాధ్యక్షులు ఎద్దు రవి ప్రధాన కార్యదర్శి బాకమ్ ఆంజనేయులు సహాయ కార్యదర్శి గూట్ల గోపి కోశాధికారి ఆడెపు రమేష్ మాజీ ప్రధాన కార్యదర్శి సత్మరాం పాల్గొన్నారు. అనంతరం, కొత్తపెల్లి మెకానిక్ సోదరులు లతో కలిసి వెళ్లి క్రిష్ణ పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి , సొసైటీ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అలాగే మృతి చెందిన మేకానిక్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్వాడీ సిబ్బందికి సత్కారం

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) అక్టోబర్ 06



టేకులపల్లి :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్నిపురస్కరించుకుని, 25 సంవత్సరాల ప్రజాసేవకు గుర్తుగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా టేకులపల్లి మండలంలోని అనేక అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడం జరిగింది.వాటిలో ప్రథమంగా టేకులపల్లి మండల కేంద్రంలో, ఏ కాలనీ తండాలో, వాగొడ్డు తండాలో, రోళ్లపాడు, భీల్యతండ లతో పాటు అనేక చోట్ల.ఈ సందర్భంగా చిన్నారుల భవిష్యత్తు కోసం అహర్నిశలు సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలను శాలువాలతో సత్కరించి, చిన్నారులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బోడ పూనియా నాయక్ , జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు బానోత్ గంగా , మండల అధ్యక్షుడు శంభు నాయక్, గిరిజన మోర్చా జిల్లా నాయకులు రవి రాథోడ్, సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు, నెల్లూరి సత్యం, బాలకృష్ణ, ధరావత్ ద్రావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కాపాడుకుంటాం

- కళాశాల అభివృద్ధికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేస్తాం..

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 6 ప్రజా తీర్పు

ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మండల ప్రజలందరం కలిసి కాపాడుకుంటామని ప్రజాప్రతినిధులు, నాయకులు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మరింత అభివృద్ధి చేసి, భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిపై ప్రిన్సిపాల్ తుటికుర్ల శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల సమీపంలో కొనసాగుతోందని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తుటికుర్ల శంకర్ మాట్లాడుతూ.. కళాశాలలో ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ రానున్న రోజుల్లో కళాశాలను గొప్ప విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. కళాశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యాభిమానులు ముందుకు రావాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ



డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం త్వరలోనే డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసి, కళాశాలకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. మండలంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తున్న కళాశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మన ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని నాయకులు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బలోపేతం చేయడానికి అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బుగ్గరాజేశ్వర తండా సర్పంచ్ అజ్మీరా తిరుపతి నాయక్, రాజన్నపేట సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి, గంప నాగేంద్రం, వాసవేణి పరశురాములు, బిజెపి రాష్ట్ర నాయకులు రంజిత్ కుమార్ యాదవ్, కానపురం లక్ష్మణ్, నంది కిషన్, గుండాటి రాంరెడ్డి, తిరుపతి, వంగ శ్రీకాంత్, శ్యాగ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

దసరా ఉత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి ఆలయం

- ఈనెల 11 నుండి 20 వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు
- భవానీ దీక్షాపరులతో కిటకిటలాడనున్న మహాక్షేత్రం
- అమ్మ దర్శనమే కాదు...అన్న ప్రసాదం హైలైట్
- మంత్రి బండి పర్యవేక్షణలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 06)





కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం....సరిగ్గా 16 ఏళ్ల క్రితం అంటే 2010 జూన్ 17న శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య చేతుల మీదుగా ప్రతిష్టించిన మహా పుణ్యక్షేత్రం. గుప్పెడు మందితో మొదలైన అమ్మవారి దర్శనం ... నేడు లక్షలాది మంది భక్తుల విశ్వాస క్షేత్రంగా విరాజిల్లుతోంది. 16 ఏళ్ల క్రితం బండి సంజయ్ కుమార్ సంకల్ప బలంతో కొలువైన ఈ దేవాలయం దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతూ జిల్లా ఎల్లలు దాటి ఇతర రాష్ట్రాలకు, దేశ సరిహద్దులను దాటి వివిధ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైంది. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా...కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా...దీక్ష తీసుకున్న వారికి ధైర్యంగా...భక్తులకు ఆత్మీయ తల్లిగా...మహాశక్తి అమ్మవారిని భక్తులు కొలుస్తున్నారు. "అమ్మ దగ్గరకు వచ్చాను... అంతా అమ్మ చూసుకుంటుంది." అనే విశ్వాసం భక్తుల హృదయాల్లో నిలిచింది. ఈ పుణ్య క్షేత్రం ఏడాది పొడువునా ప్రత్యేక పూజలందుకుంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారుతూనే ఉంది. ఇక దసరా నవరాత్రులు ఇక్కడ హైలైట్ గా నిలిచాయి. విజయవాడ దుర్గమ్మ ఆలయ ఉత్సవాలను తలపించేలా దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత.

బండి పర్యవేక్షణలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు షురూ

ఈ ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుడికి కేవలం దర్శనం మాత్రమే కాదు...భక్తి అనుభూతి... సేవా స్పర్శ... సంప్రదాయ వైభవం... కుటుంబ ఆత్మీయతను అందించే ఆధ్యాత్మిక క్షేత్రంగా మహాశక్తి దేవాలయం తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. మరో మూడు రోజుల్లో ఈ మహిమాన్విత క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు ఆరంభం కాబోతోండటంతో భక్తులందరి దృష్టి ఈ క్షేత్రంపైనే ఉంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఆలయ నిర్వాహకులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యవేక్షణలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

భవానీ దీక్షాపరులతో కిటకిటలాడనున్న మహాక్షేత్రం

శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్టించిన తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు గుప్పెడు మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలాధారణ గావించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. వేలాది మంది భవానీ దీక్ష తీసుకుని అమ్మవారి సేవలో తరిస్తున్నారు. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య రెట్టింపైంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష... మండల దీక్ష... నవరాత్రి దీక్ష... ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే... "అమ్మవారి ఆశీస్సులు పొందాలి, అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి." అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.

అమ్మ దర్శనమే కాదు... అన్న ప్రసాదం హైలైట్

అన్నదానం... ఇక్కడ ఒక సేవ కాదు, ఒక సంప్రదాయం. మహాశక్తి సన్నిధిలో అన్నదానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ ఆలయానికి వచ్చే భక్తులందరికీ ప్రతినెల సంకట హర చతుర్థి రోజున షడ్రుచులతో రుచికరమైన అన్నప్రసాదాలు వడ్డిస్తున్నారు. ఆరోజు వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని భుజిస్తుంటారు. దసరా నవరాత్రి ఉత్సవాలు జరిగినన్ని రోజులు ఇక్కడ అమ్మవారిని దర్శించుకునే వేలాది మందికి రుచికరమైన భోజనం వడ్డిస్తారు. ఎంతమంది వచ్చినా సరే.... చిట్ట చివరి వరుసలో కూర్చున్న ఆఖరి భక్తుడికి సైతం లేదనకుండా ఆప్యాయతతో భోజనం వడ్డించడం ఇక్కడి ప్రత్యేకత. భక్తుడు అమ్మవారిని దర్శించుకుని బయటకు వెళ్లేటప్పుడు "అమ్మను చూశాం" అనే అనుభూతితో పాటు "అమ్మ ప్రసాదం తిన్నాం" అనే తృప్తితో వెళ్లేలా అన్నదానాన్ని నిర్వహిస్తుండటం ఇక్కడి విశేషం.

ఏడాది పొడువునా అధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారుతున్న పుణ్యక్షేత్రం

మహాశక్తి దేవాలయంలో నవరాత్రులు మాత్రమే కాదు... ఏడాది పొడవునా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయి. ఏటా వచ్చే హిందూ పండగలు, పవిత్ర మాసాల సమయంలోనూ ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ఆనవాయితీగా మారింది. ఉగాది పంచాంగ వేడుకలు, భద్రాద్రి తరహాలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహిస్తారు. శ్రావణ మాస వేడుకలు సైతం హైలైట్ గా నిలుస్తాయి. వరలక్ష్మీ వ్రతం సహా శ్రావణ మాసంలో మహిళా భక్తులతో ఆలయం సందడిగా మారుతోంది. వసంత పంచమి సందర్భంగా బాసరను తలపించేలా సామూహిక అక్షరాభ్యాసం కొనసాగుతోంది. మహాశివరాత్రి రుద్రాభిషేకం...సంకటహర చతుర్థి గణేశ్ హోమం... ఆషాఢంలో శాకాంబరి ఉత్సవాలు...నాగుల చవితి సందర్భంగా నాగేంద్రస్వామికి అభిషేకం...గణేశ్ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు...కృష్ణాష్టమి, దీపావళి వేడుకలు... కార్తీక మాసంలో అయ్యప్పస్వామి పడిపూజ...సంక్రాంతిలో గోదా కళ్యాణం...ద్వాదశి సందర్భంగా తులసీ కళ్యాణం....ఇలా ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి పూజకు ఒక ప్రత్యేక వైభవం ఉంది. ప్రతి భక్తుడికి ఒక ప్రత్యేక అనుభూతి కలుగుతోంది.

ఆధ్యాత్మిక వేడుక దాండియా మరో హైలైట్

శ్రీ మహాశక్తి ఆలయంలో ఆధ్యాత్మిక వేడుక దాండియా మరో హైలైట్ గా మారనుంది. వినోదంగా కాకుండా పూర్తి భక్తి పారవశ్యంలో నిర్వహించే వేడుకగా దాండియా నిర్వహిస్తున్నారు. కొద్ది మందితో మొదలైన దాండియా... నేడు వేలాది మంది పాల్గొనే భక్తి పారవశ్య కార్యక్రమంగా ఎదిగింది. ఇది కేవలం వినోదం కోసం కాదు. అమ్మవారిని స్మరిస్తూ... భక్తి భావనతో... కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకునే ఆధ్యాత్మిక వేడుకగా దాండియాను ఆలయ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు.

10 రోజులు 10 పది ఆధ్యాత్మిక అనుభూతులు

ఈనెల 11 నుండి 20 వరకు పదిరోజుల పాటు మహాశక్తి ఆలయంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవాలు రోజుకో ప్రత్యేకతను సంతరించు కోనుంది. బాలాత్రిపురసుందరి, గాయత్రీదేవి, అన్నపూర్ణ, మహిషాసురమర్దిని, లలితాదేవి, మహాలక్ష్మి, దుర్గాదేవి, రాజరాజేశ్వరి దేవి ఇలా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 రకాల నైవేద్యం... చండీ పారాయణం...లక్ష్మీ పూజ...సహస్రనామ పారాయణం...చండీ హోమం...భజనలు... సాంస్కృతిక కార్యక్రమాలు...అన్నదానం... ఇవన్నీ కలసి కరీంనగర్‌లో నవరాత్రి వైభవానికి కొత్త శోభను తీసుకురానున్నాయి.

భక్తులారా...తరలిరండి

అక్టోబర్ 11 నుంచి 20 వరకు కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం నిర్వహించే నవరాత్రి ఉత్సవాలకు భక్తులందరూ భారీ ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాలు పంచుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపినిచ్చారు.



నిబద్ధత గల ఉపాధ్యాయులను ప్రోత్సహించడమే 'లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్' ప్రధాన లక్ష్యం

నర్సంపేట అక్టోబర్ 6 ప్రజా తీర్పు ప్రతినిధి

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా ప్రమాణాల పెంపునకు నిబద్ధతతో కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి, ప్రోత్సహించడమే లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్--2026 ప్రధాన లక్ష్యమని లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నర్సయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కేవలం పాఠ్యాంశాలను బోధించడానికే పరిమితం కాదని విద్యార్థుల్లో జ్ఞానం, విలువలు, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తూ వారి జీవితాలకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్ మాట్లాడుతూ తరగతి గదిలో నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విద్యార్థుల కోసం నిస్వార్థంగా శ్రమించే ఉపాధ్యాయుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ ఉద్దేశంతోనే లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, విశిష్టంగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు ఉపాధ్యాయుల్లో మరింత స్ఫూర్తిని నింపడమే కాకుండా, ఇతర ఉపాధ్యాయులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్--2026కు ఎంపికైన సత్యనారాయణ, నర్సయ్య, రాజేంద్ర ప్రసాద్, స్రవంతి, నర్సింహాచారి, సుదర్శనం, సుధాకర్, స్వాతి, ప్రతిభ, సమత, స్వప్న, కిరణ్, స్వామి, శంకర్ బాబులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ నిబద్ధతతో పనిచేసే మరెందరో ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించే కార్యక్రమాలను కొనసాగిస్తామని లీడ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ కిరణ్, శ్రీధర్, రాజ్ కుమార్ మరియు అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఇల్లందు సింగరేణి ఏరియాలో ఇ-వేస్ట్ ప్రత్యేక డిస్పోజల్ కార్యక్రమం

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 06

సింగరేణి వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ లో స్పెషల్ డెడికేటెడ్ డ్రైవ్ లో డిస్పోజల్ ఆఫ్ ఇ-వేస్ట్ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, కోల్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డెడికేటెడ్ డ్రైవ్ ఆన్ ఇ-వేస్ట్ మేనేగ్మేంట్ అక్టోబర్ 6 మంగళవారం ఇల్లందు ఏరియాలోని ఐటీ విభాగంలో ఇ-వేస్ట్ డిస్పోజల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్విరాన్‌మెంట్ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ విభాగంలో పాడైపోయిన మానిటర్లు, కీబోర్డులు, మౌస్‌లు, ఎలక్ట్రికల్ స్పేర్ పార్ట్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరించి, వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డబ్బాల్లో వేయడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం వి. కృష్ణయ్య మాట్లాడుతూ, ఇ-వేస్ట్‌ను సాధారణ వ్యర్థాలతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో డిస్పోజ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యాలయాలతో పాటు ఇళ్లలో కూడా పనికిరాని ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా (పాత ఫోన్లు, కంప్యూటర్లు, వైర్లు వంటివాటిని పర్యావరణానికి హాని కలగకుండా సేకరించడం మరియు నిర్దేశిత విధానంలోనే డిస్పోజ్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టు జీఎం జాకీర్ హుస్సేన్, డీవైఎస్ఈ (సివిల్) వినయ్ సాగర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి నరసింహారావు, ఐటీ అధికారి చైతన్యతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



జుగుండ్లలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కమిటీ నియామకం

- అధ్యక్షుడిగా బూరుగు అంజయ్య.. ఉపాధ్యక్షుడిగా పురం కిషన్

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 06

తిమ్మాపూర్ మండలం జుగుండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన గ్రామ కమిటీని నియమించారు. మానకొండూరు శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎలుక రాజు ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. నూతన గ్రామ ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా బూరుగు అంజయ్య, ఉపాధ్యక్షుడిగా పురం కిషన్లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండిపెల్లి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పురం కిరణ్, చందుతో పాటు మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన కమిటీ ఏర్పాటు అనంతరం గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.

మంచిర్యాల : స్మార్ట్ అసెస్మెంట్ పోర్టల్ పై అవగాహన కలిగి ఉండాలి


- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు.

(అరికిల్ల జయకుమార్ ప్రజా తీర్పు మంచిర్యాల) అక్టోబర్ 6





మంచిర్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు స్మార్ట్ అసెస్మెంట్ పోర్టల్ (పీసీఎస్ఏపి) పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, ఆసిఫాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి వాజిద్ , ఆసిఫాబాద్ పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి కరుణాకర్,ఎఫ్.సి.ఐ. అధికారి సుఖీష్ , సంబంధిత అధికారులతో కలిసి యాప్ వినియోగం, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎఫ్.సి.ఐ. అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, నిర్ణీత మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన, చదును ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, గోనె సంచులను భద్రపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, మరుగుదొడ్లు, విద్యుత్, టేబుళ్లు, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు తదితర సౌకర్యాలను తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 2 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ప్యాడీ క్లీనర్ అందుబాటులో లేని చోట ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరుస క్రమంలో ధాన్యం కొనుగోలు చేయాలని, రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పుడు తేమ శాతం 17 శాతానికి మించి ఉంటే, ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాత తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ధాన్యం విక్రయానికి వచ్చే రైతుల నుంచి ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్ నకలు తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రభుత్వం ప్రకటించిన 7 రకాల ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసే ముందు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పి.పి.ఎస్.ఎ.పి. యాప్‌లోని 16 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ట్యాబ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ధాన్యానికి సంబంధించిన ఖచ్చితమైన ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయనైనది.



అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహార పదార్థాలు సరఫరా చేయాలి

- ఆహార నాణ్యతపై ఫిర్యాదులు వస్తే వెంటనే నమూనాలు సేకరించి పరీక్షించాలి

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 06

అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ఆహార పదార్థాల నాణ్యత, భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నమేల్ల సురేష్ డిమాండ్ చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే ఆహార విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే పప్పు, బియ్యం, పసుపు, కారం, చింతపండు, పామాయిల్, ఇతర మసాలా దినుసులు నిర్దేశిత నాణ్యత, ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యతపై ఫిర్యాదులు వచ్చినప్పుడు, ముఖ్యంగా దుర్వాసన, నాణ్యత లోపం, రంగు మారడం లేదా కల్తీపై అనుమానాలు ఉన్న సందర్భాల్లో వెంటనే సంబంధిత అంగన్వాడీ కేంద్రాల నుంచి నమూనాలను సేకరించాలని కోరారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారి ద్వారా నిబంధనల ప్రకారం నమూనాలను సేకరించి, గుర్తింపు పొందిన ప్రయోగశాలకు పరీక్షల కోసం పంపించాలని అన్నారు. ప్రయోగశాల పరీక్షల్లో ఆహార పదార్థాలు నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేవని తేలితే, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆహార పదార్థాల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కోరారు."చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంతో ముడిపడిన అంశంలో నిర్లక్ష్యానికి తావులేదు. వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం అధికారుల బాధ్యత" అని అన్నమేల్ల సురేష్ స్పష్టం చేశారు.

కరీంనగర్‌లో తొలి ఇండోర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం టెక్నికల్ ఛార్జ్

- స్థలాభావానికి చెక్.. మెరుగైన విద్యుత్ సరఫరానే లక్ష్యం
- రూ.6.92 కోట్లతో తెలంగాణ చౌక్‌లో ఆధునిక సబ్‌స్టేషన్ నిర్మాణం: సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 06



పట్టణ ప్రాంతాల్లో తీవ్రంగా ఉన్న స్థలాభావాన్ని అధిగమిస్తూ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో ఇండోర్ సబ్‌స్టేషన్లు కీలకంగా పనిచేస్తాయని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో రూ.6.92 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంగళవారం టెక్నికల్ ఛార్జ్ చేశారు. టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో కరీంనగర్‌లో నిర్మించిన తొలి ఇండోర్ సబ్‌స్టేషన్ ఇదేనని సీఎండీ తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ తక్కువ స్థలంలో అధిక సామర్థ్యంతో విద్యుత్ సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధి, భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కలెక్టరేట్ వద్ద మరో ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మించనున్నట్లు వరుణ్ రెడ్డి తెలిపారు. భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్ సామర్థ్యం, ఫీడర్ల విస్తరణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేపట్టినట్లు చెప్పారు.

484 చదరపు గజాల్లో రూ.6.92 కోట్లతో నిర్మాణం

కేవలం 484 చదరపు గజాల విస్తీర్ణంలో రూ.6.92 కోట్లతో ఆధునిక ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రాన్ని నిర్మించినట్లు సీఎండీ వివరించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో కంట్రోల్ రూమ్‌తో పాటు ఆధునిక స్విచ్‌గేర్ ప్యానెళ్లను ఏర్పాటు చేయగా, మొదటి అంతస్తులో సబ్‌డివిజన్, సెక్షన్ కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఉపకేంద్రానికి 132 కేవీ వావిలాలపల్లి, పద్మనగర్ ఉపకేంద్రాల నుంచి 33 కేవీ విద్యుత్ సరఫరా అందుబాటులో ఉంటుందని చెప్పారు. భవిష్యత్‌లో ఇతర ఉపకేంద్రాలకు విస్తరించేందుకు మరో 33 కేవీ ఫీడర్‌ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రారంభ దశలో ఆరు 11 కేవీ ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు, భవిష్యత్ అవసరాల కోసం మరో రెండు 11 కేవీ ఫీడర్ల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

మూడు సబ్‌స్టేషన్లపై తగ్గనున్న విద్యుత్ భారం

కొత్త ఇండోర్ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో కరీంనగర్ పట్టణంలోని 33/11 కేవీ ఎస్‌ఆర్‌ఆర్, భగత్‌నగర్, సప్తగిరి సబ్‌స్టేషన్లపై ఉన్న విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు అవకాశం ఏర్పడుతుందని సీఎండీ తెలిపారు. తద్వారా పట్టణంలో విద్యుత్ సరఫరా సామర్థ్యం మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ఈ సబ్‌స్టేషన్‌లో రెండు 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎస్టర్ ఆయిల్ టెక్నాలజీతో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎస్టర్ ఆయిల్‌కు అధిక ఫ్లాష్ పాయింట్ ఉండటంతో అగ్ని ప్రమాదాల నియంత్రణలో మెరుగైన భద్రత లభిస్తుందని తెలిపారు. తేమను తట్టుకునే సామర్థ్యం ఎక్కువగా ఉండటంతో ట్రాన్స్‌ఫార్మర్ ఇన్సులేషన్ జీవితకాలం పెరగడంతో పాటు అధిక ఉష్ణోగ్రతలు, అధిక లోడ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుంటుందని చెప్పారు.

ఎస్సీడీఏ, ఐఈడీ, ఆర్‌టీయూ సాంకేతికత

సబ్‌స్టేషన్‌లోని కంట్రోల్ ప్యానెళ్లలో ఎస్సీఏడీఏ సదుపాయం, ఐఈడీ రిలేలు, అధునాతన ఆర్‌టీయూ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు సీఎండీ తెలిపారు. వీటిని టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు. దీంతో సబ్‌స్టేషన్‌ను రిమోట్‌గా పర్యవేక్షించడంతో పాటు అవసరమైన నియంత్రణ చర్యలను వేగంగా చేపట్టే అవకాశం ఉంటుందని వివరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను త్వరగా గుర్తించి, పునరుద్ధరణ చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఆధునిక సాంకేతికత ఉపయోగపడుతుందని తెలిపారు.

ఇతర ప్రాంతాల్లోనూ ఇండోర్ సబ్‌స్టేషన్ల పనులు

టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలోని నిజామాబాద్ సర్కిల్‌లో పులాంగ్ రైతుబజార్ ఇండోర్ సబ్‌స్టేషన్‌కు సంబంధించి జీం1 కంట్రోల్ రూమ్ స్లాబ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. హనుమకొండ సర్కిల్ పరిధిలో వైకుంఠధామం వద్ద సబ్‌స్టేషన్ పిల్లర్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే గర్ల్స్ హైస్కూల్ ఇండోర్ సబ్‌స్టేషన్‌కు సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. కామారెడ్డి సర్కిల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం, ఖమ్మం సర్కిల్ పరిధిలోని బస్‌స్టాండ్ ప్రాంతాల్లో ఇండోర్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంలో ఇండోర్ సబ్‌స్టేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని, ఆధునిక సాంకేతికతతో నిర్మిస్తున్న ఈ ఉపకేంద్రాల ద్వారా పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలను గణనీయంగా తగ్గించేందుకు అవకాశం ఉంటుందని సీఎండీ వరుణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు, టి. మధుసూదన్, చీఫ్ ఇంజినీర్లు కె. తిరుమల్ రావు, సురేందర్, అన్నపూర్ణ, కరీంనగర్ ఎస్ఈ విజేందర్ రెడ్డి, డీఈలు, ఏడీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 06

సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని, ఎన్నికల కమిషన్‌లో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న అవకతవకలు, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇందిరా చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఫార్వర్డ్ బ్లాక్, తెలంగాణ జన సమితి (టీజేఎస్), సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ నిరసన ర్యాలీలో సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హులైన ఓటరుకు తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం ఉండాలని, ఓటర్ల జాబితా విషయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడేలా కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరించాలని కోరారు. ఇందిరా చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేశారు. అనంతరం తమ డిమాండ్లపై అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

నేడు చిగురు మామిడి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

హుస్నాబాద్ అక్టోబర్ 06 రవీందర్ ప్రజా తీర్పు



నేడు చిగురు మామిడి మండలంలోని ముదిమాణిక్యం, రామంచ, ముల్కనూరు, పీచుపల్లి, సీతారాంపల్లి తో పాటు మరికొన్ని గ్రామాలలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించనున్నారు. పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు ఏ మేరకు ప్రజలకు చేరుతున్నాయో సమీక్షల ద్వారా తెలుసుకోనున్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే దిశగా మంత్రి స్వయంగా పూనుకోవడం జరగనుంది. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అధికారులు ప్రజల మధ్య సమన్వయం కొరవడిందా? ఫలాలు ప్రజలకు అందుతున్నాయా? అనే విషయాలు ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి.



సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలి

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 6.

సైబర్ నేరాలపై అందే ప్రతి ఫిర్యాదుకు తక్షణమే స్పందించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతిపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న సైబర్ క్రైమ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, అరెస్టులు, బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ కేసులను సీఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఆధారాలు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నిందితులను గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 2026ను జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంగా పాటిస్తున్న సందర్భంగా, సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఎస్పీ గారు ఆవిష్కరించారు. అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనుమానాస్పద కాల్, సందేశం, లింక్ లేదా ఆన్‌లైన్ ఆఫర్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా ఆగి, ఆలోచించి, అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించిన తర్వాతే చర్య తీసుకోవాలని అన్నారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అలాగే ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సి.ఐ లు రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్, సురేష్ బాబు, లక్ష్మీ నారాయణ , సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, సైబర్ క్రైమ్ ఎస్.ఐలు కృష్ణ, దినేష్ మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

టేకులపల్లి జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 06



టేకులపల్లి జూనియర్ కళాశాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారి చదువు, విద్యా సౌకర్యాలు, కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఎమ్ ఎస్ ఎఫ్ జాతీయ సదస్సుకు శేర్లింగంపల్లి నుండి భారీగా తరలిన మాదిగ విద్యార్థులు...

శేరిలింగంపల్లి, అక్టోబరు 06 ప్రజా తీర్పు

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ లో భాగమైన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎం ఎస్ ఎఫ్) జాతీయ సదస్సుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు బయలుదేరారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (ఎచ్ సీ యు), జూనియర్ కళాశాలల నుండి విద్యార్థులు ఓయూ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద జరిగే జాతీయ సదస్సుకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్ఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ – పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ జాతికి చేసిన సేవలు, ఆయన ఆశయాలకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ వేణు, రమేష్, శేఖర్ తో పాటు అన్ని కళాశాలల విద్యార్థులు, ఎమ్ఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఎం. సుధాకర్ మాదిగ, గణేష్ మాదిగ, రమేష్, నరేష్, ఎం. రాజేష్, రాజు, అరుణ్, అంజయ్య, గడ్డ రాజు, అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో జర్నలిస్టు మృతి. కుటుంబానికి తోటి జర్నలిస్టుల ఆర్థిక చేయూత

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 6 ప్రజా తీర్పు

గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామానికి చెందిన జర్నలిస్టు ఏదబోయిన నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తోటి జర్నలిస్టులు మానవతా దృక్పథంతో స్పందించారు. నారాయణ కుటుంబానికి అండగా నిలిచేందుకు మండలంలోని టీయూడబ్ల్యూజే--ఐజేయూ జర్నలిస్టులు తమ వంతు సహాయాన్ని అందించారు. మండల జర్నలిస్టులంతా కలిసి సేకరించిన రూ.10 వేల నగదును మృతుడి భార్య సరితకు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, జర్నలిస్టు కుటుంబానికి ఆపద సమయంలో తోటి జర్నలిస్టులు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. నారాయణ కుటుంబానికి తమవంతు సహాయాన్ని అందించామని, భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ మండల అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్, జర్నలిస్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన అభివృద్ధి పనులకు భూమిపూజ

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 6.



సారంగాపూర్ మండల కేంద్రంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న జాగృతి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. రామాలయం వద్ద 3 లక్షల నిధులతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం సారంగాపూర్,నాయకపు గూడెం లో నూతనంగా ఏర్పాటు చేసిన డీటీఆర్ ల ను ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సారంగాపూర్ మండలానికి మంజూరైన 13 మందికి కల్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన 13 లక్షల చెక్కులను, 28 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 10 లక్షల 70 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రహదారులు, విద్యుత్ తదితర సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ సారంగాపూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని డా. సంజయ్ కుమార్ గారు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో గ్రామాల్లో పండగ వాతావరణం. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు సర్పంచుల కు కాంట్రాక్టర్ లకు ఇప్పుడు బిల్లులు చెల్లిస్తున్నాం. రోళ్ళవాగు ప్రాజెక్ట్ కి 40 కోట్ల మంజూరు చేశాం. అటవీ అనుమతులు కోసం కృషి చేస్తున్నామని అన్నారు. బీర్పూర్ ఘాట్ రోడ్డు డబల్ రోడ్డు మంజూరు అయింది అటవీ అనుమతులు రావాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. రైతులకు రైతు భరోసా,రుణ మాఫీ ఇస్తూ ప్రజలకు సన్న బియ్యం ఉచిత కరెంట్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుంది. ఎల్ నీ నో వల్ల కొంత ఇబ్బంది ఉంది. అత్యధిక వర్షాలు జిల్లాలో సారంగాపూర్ లో నమోదు అయ్యాయి. ప్రకృతి కి ఎవరు అతీతులు కాదు. రైతులు ఆరుతడి పంటలు సాగు వైపు మొగ్గు చూపాలి. వర్షాలు లేక నీటి వనరులు ప్రాజెక్ట్ లలో నీరు లేక విద్యుత్ ఉత్పత్తి తగ్గింది. ధరల పెరుగుదల కు ముఖ్యమంత్రికి సంబంధం ఏంటి.. కావాలని ముఖ్యమంత్రి గారిని విమర్శిస్తున్నారు.. బట్టకాల్చి మీద పడేసే విదంగా ప్రయత్నం చేస్తున్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం తో అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నాం.. నాణ్యమైన విద్య వైద్యానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ లో నూతన విద్యా కోర్సులు ప్రవేశపెట్టడం జరిగింది. విద్యార్థులు ఉపయోగించుకోవాలి. త్వరిత గతిన ఉద్యోగ అవకాశాలు పొందుతారు అని అన్నారు. ఏ టి సి కేంద్రం ఏర్పాటు తో యువత కు ఉపాధి అవకాశాలు. గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ నూతన పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజలకు పథకాలు అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విదంగా 12 ఏండ్ల నుండి అత్యధిక సీఎం సహాయ నిధి చెక్కులు జగిత్యాల నియోజకవర్గం లో పంపిణీ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అరుణ శేఖర్, పుష్ప నాథ్,మండల సర్పంచుల ఫోరం సొల్లు సురేందర్, చైర్మెన్ లు మల్లారెడ్డి ,నరసింహ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ బాపిరాజు,ఎం పి డి ఓసలీం డిప్యూటీ తహసీల్దార్ సుమతి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి మాజీ ఎంపీపీ కోల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి,సర్పంచులు,ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు అధికారులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో...

- మిషన్ వైవిధ్యం – యాసంగి లో ఆరుతడి పంటల సాగు...
- మెలకువలు నేర్పించిన ఉద్యాన శాఖ అధికారి జినుగ మరియన్న, దుర్గారావు...

కురవి అక్టోబర్ 06 (ప్రజా తీర్పు విలేఖరి)



ఎల్ నినో,వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా బోర్లు,బావుల కింద నిత్య ఆదాయం ఇచ్చే ఆయిల్ ఫామ్,నిమ్మగడ్డి, కూరగాయలు ,మల్బరీ,ఉల్లి, మునగ ,పండ్లు, పూలు మొదలైన మార్కెట్ డిమాండ్లు ఉన్న పంటలు సాగు చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఒక ప్రకటన తెలిపారు.వివరాలోకి వెళ్ళితే జిల్లాలో కురవి మండలం లోని స్వయం సహాయక సంఘాల ద్వారా "పంట మార్పిడి" చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు,ఆయిల్ పామ్,పండ్ల తోటలు,పూల తోటలు,మల్బరీ,చిరు ధాన్యాలు,అపరాలు,నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి,కోకో,అవకాడో పంటల సాగుతో అధిక ఆదాయం వస్తుందని ఆయన అన్నారు.అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలి. పంట మార్పిడి నీ పాటించాలి ప్రతి గ్రామంలో బోర్లు బావులు కింద యాభై (50) ఎకరాలలో ఆదాయం ఇచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్,కూరగాయలు పండ్లు పూలు,మల్బరీ, ఉల్లి, నూనె గింజలు,చిరుధాన్యాలు,మొదలైనవి సాగు చేయాలి.వాటిని సేంద్రియ పద్ధతులు,ప్రకృతి సేద్యం ద్వారా చేయాలి.

స్వయం సహాయ సంఘాల ద్వారా పలు కూరగాయల సాగు కు రాయితీలు.

తక్కువ నీరు,ఆధునిక పద్ధతులైన ఎత్తు మడులు,మల్చింగ్,బిందు సేద్యం, ట్రెల్లీస్,పందిరి సాగు,సేంద్రీయ సాగు వంటి పద్ధతులను పాటించాలి.ప్రజలు రోజు వారీగా తినే కూరగాయలను ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, మండల ఐకేపీ ఏపియం దుర్గారావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి కొత్త శారద,ఐకెపి సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



అనుబత్తుల ఐలయ్య మృతికి ఘన నివాళి అర్పించిన... డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్. జాటోత్ రామచంద్రనాయక్...

కురవి అక్టోబర్ 06 (ప్రజా తీర్పు విలేఖరి)

కురవి మండలం మోదుగులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనబత్తుల ఉపేందర్ (తండ్రి)అనబత్తుల ఐలయ్య మృతి పట్ల డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్. జాటోత్ రామచంద్రు నాయక్ సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఐలయ్య ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్, కురవి మండల సమన్వయ కమిటీ చైర్మన్, మాజీ జడ్పిటిసి మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అవిరె మోహన్ రావు,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకటరెడ్డి, జిల్లా యువ నాయకులు గార్లపాటి భరద్వాజ్ రెడ్డి,మోదుగుల గూడెం గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ దయ్యాల శ్రీధర్ గౌడ్,వార్డు సభ్యులు,ఎస్సీ ఎస్టీ సెల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్, శ్యామల వేణు, కురవి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుంచు శేఖర్,బండి మల్లయ్య, మోదుగుల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కోడి రాములు,ఆలయ ధర్మకర్త గడీల బిక్షపతి,గడీల పుల్లయ్య,కురవి మాజీ సర్పంచ్ తుకారాం నాయక్, రాము నాయక్, దొంగల జనార్థన్ రెడ్డి, గండు మురళీ,కందిపాటి వీరన్న,కందిపాటి బాబు,మాధ మల్లయ్య, యూత్ నాయకులు,బస్వ మనోహర్ (మణీ), అనబత్తుల వెంకటేష్, అనబత్తుల వీరేందర్, అనబత్తుల యాకన్న, అనబత్తుల నాగన్న, అనబత్తుల అనిల్, మండల నాయకులు,జిల్లా నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు,గ్రామ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



గోశాల వేద పాఠశాల కొరకు స్థలం కేటాయించాలని తహసీల్దార్ కు వినతి పత్రం

సమర్పించిన బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 6

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం గాయత్రీ మాతా ఆలయంతో పాటు గౌశాల,యాగశాల,వేద పాఠశాల కొరకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కృష కు వినతి పత్రం సమర్పించిన బెల్లంపల్లి బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్రాహ్మణ కుటుంబాలు ఏదైనా కార్యక్రమాలు చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, అందరితో పాటు తమ సంఘానికి కూడా ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఇది వరకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో పాటు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు, అన్నీ రాజకీయ పార్టీల నాయకులు సానుకూలంగా స్పందించి తమ వంతుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వివిఎస్ శ్రీనివాస్ రావు, కోశాధికారి జగన్మోహనాచారి,సలహాదారుడు రాంభట్ల హరీష్ శర్మ, ఇతర ఈసీ సభ్యులు పాల్గొన్నారు.



బొమ్మారం సర్పంచ్ మట్టెల రమేష్ యాదవ్, కాంట్రాక్టర్ హామీ తో మానవత్వం చాటుకున్న రైతన్నా

(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) అక్టోబర్ 6

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్ర సమీపంలో ఉన్న బొమ్మారశీ రైల్వే బ్రిడ్జి దగ్గర రైల్వే రోడ్ మరమ్మతులు జరుగుతుండడం తో వాహనాలకు ఇబ్బంది కలగకుండా పక్కన ఉన్న గుర్రం సాయిచందు పొలం నుంచి దారి ఇవ్వాలని రైల్వే కాంట్రాక్టర్ బొమ్మారశీ సర్పంచ్ మట్టెల రమేష్ యాదవ్ దారి అడగగా సాయిచందు పొలం లో ఉన్న బావి పుడ్చిస్తానని రైల్వే కాంట్రాక్టర్ అయిన కే సోము సుందర్ అడ్మిన్ మేనేజర్ పెర్సనల్ రిలేషన్స్ మేనేజర్ పై అధికారులతో మాట్లాడి ఒప్పించి అక్కడ ఉన్న సమస్యని నెరవేరుస్తానని తెలిపారు. రైల్వే కాంట్రాక్టర్లకు రైతన్న గుర్రం సాయి చందు కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ సర్పంచ్ రమేష్ యాదవ్.



జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం

- జిల్లా గ్రంధాలయ చెర్మన్ దరిపల్లి చంద్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంక్షారెడ్డి

సిద్దిపేట అక్టోబర్ 06 ప్రజా తీర్పు



ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ, ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ఇండియా కూటమి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం ఆంక్షారెడ్డికలిసి మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ప్రాథమిక హక్కు అని అన్నారు. ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ విలువలకు విరుద్ధమని ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నప్పటికీ, ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయకపోవడం బాధాకరమని దరిపల్లి చంద్రం పేర్కొన్నారు. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఇండియా కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.

గ్యాస్ సిలిండర్ ప్రమాదానికి గురైన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 6

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ ప్రమాదానికి గురైన యధానవేణి రాజయ్య కుమారుడు వసంత్ ని మరియు బైక్ ప్రమాదానికి గురైన పానగంటి సాయి ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకుని వారిలో మనోధైర్యాన్ని కల్పించిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పొట్లపల్లి సుభాష్ రావు ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం గణేష్ గౌడ్, మండల టిఆర్ఎస్ వై అధ్యక్షుడు కొత్తపల్లి మహేందర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్, నాయకులు పాయవేని మల్లేష్ , పోలవేణి శ్రీనివాస్ , ఆగిడి వెంకటేశ్వర్లు, అట్కపురం బాపు, తోకల రమేష్ , గంధం తిరుపతి, అయిల్ల కృష్ణ , ఎదునూరి ప్రభాకర్, ధర్మేందర్, వేల్పుల శ్రీనివాస్, మధుకర్, సుమన్, లవన్, రాయమల్లు, రాకేష్ , రాజకుమార్, కోల మహేష్, అంజయ్య, ఉదయ్, సమ్మయ్య , ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత డేటా ఇంజినీరింగ్ కోర్సు

- శ్రీ సత్యసాయి దక్షత కార్యక్రమం ఆధ్వర్యంలో శిక్షణకు అవకాశం

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ , ఎల్లారెడ్డిపేట ప్రజా తీర్పు) అక్టోబర్ 6



తెలంగాణలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో శ్రీ సత్యసాయి దక్షత కార్యక్రమం ఆధ్వర్యంలో పూర్తిగా ఉచితంగా డేటా ఇంజినీరింగ్ కోర్సును అందిస్తున్నట్లు బొప్పాపూర్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ భుజంకార్ శ్రీనివాస్, సభ్యుడు కొండ రమేష్ గౌడ్ తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా ఇంజినీరింగ్ రంగంలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన సాంకేతిక, వృత్తి నైపుణ్యాలను పట్టభద్రులకు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

2022--2026 మధ్య ఉత్తీర్ణులకు అవకాశం

2022 నుంచి 2026 మధ్య ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ కోర్సులు పూర్తి చేసిన పట్టభద్రులు ఈ ఉచిత శిక్షణకు అర్హులని భుజంకార్ శ్రీనివాస్, కొండ రమేష్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ సమీపంలో తరగతులు పూర్తిగా ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించనున్నట్లు చెప్పారు.

90 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ

మూడు దశాబ్దాల బోధనా అనుభవం కలిగిన అధ్యాపకుల ఆధ్వర్యంలో 90 రోజుల పాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఇందులో ప్రాథమిక, అధునాతన పైథాన్, ఎస్‌క్యూఎల్‌తో పాటు కృత్రిమ మేధస్సు సాధనాల వినియోగం,డేటా ఇంజినీరింగ్‌పై ప్రత్యేక శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా సాఫ్ట్ స్కిల్స్,వృత్తి మార్గదర్శనం, ఉద్యోగ ఇంటర్వ్యూలకు సన్నద్ధత వంటి అంశాలపై కూడా శిక్షణ ఇస్తారని తెలిపారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక సహాయం కూడా అందిస్తారని కన్వీనర్ భుజంకార్ శ్రీనివాస్, సభ్యుడు కొండ రమేష్ గౌడ్ తెలిపారు. గత బ్యాచ్‌లో 350 మందికి పైగా పట్టభద్రులు శిక్షణ పొందగా, వారిలో 100 మందికి పైగా ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. కోర్సు పూర్తిగా ఉచితమని, అర్హత కలిగిన నిరుద్యోగ పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భుజంకార్ శ్రీనివాస్, కొండ రమేష్ గౌడ్ కోరారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఽఽఽ.ఌఒఎంష్ట్రఌ.ఘఅ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు 9052372023 నంబరుకు ఫోన్ చేయవచ్చని బొప్పాపూర్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ భుజంకార్ శ్రీనివాస్ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు.

సభలో సర్పంచ్ నిరసన.. భార్యను వేధిస్తున్నారంటూ నేలపై కూర్చొని ఆందోళన

- అధికారుల తీరుపై ఆగ్రహం.. తోటి సర్పంచుల మద్దతుతో వాకౌట్

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్)అక్టోబర్ 6



తాండూర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ నిరసనతో ఉద్రిక్తత నెలకొంది. అధికారుల తీరును నిరసిస్తూ మాదారం సర్పంచ్ లక్ష్మణ్ సభలో నేలపై కూర్చొని ఆందోళన చేపట్టారు. తనను, అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న తన భార్యను ఐసీడీఎస్ అధికారులు వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రత్యేక అధికారి అంజయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో పి. శ్రీనివాస్ సమావేశాన్ని ప్రారంభించిన కొద్దిసేపటికే లక్ష్మణ్ నిరసనకు దిగారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు. అప్పటి నుంచి కొందరు తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తన భార్య పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రంపై గుర్తుతెలియని వ్యక్తులతో తప్పుడు ఫిర్యాదులు చేయించారని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆ ఫిర్యాదుల ఆధారంగా సోమవారం జిల్లా ఐసీడీఎస్ పీడీ, బెల్లంపల్లి సీడీపీవో, స్థానిక సూపర్‌వైజర్ కేంద్రాన్ని తనిఖీ చేసి, తన భార్యను మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ప్రజల చేత ఎన్నికైన సర్పంచ్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదని అన్నారు. తనకు న్యాయం జరిగే వరకు మండల సమావేశాలకు హాజరుకాబోనని స్పష్టం చేస్తూ అధికారులకు చేతులు జోడించి సభ నుంచి వాకౌట్ చేశారు. సర్పంచ్‌కు తోటి సర్పంచులు మద్దతు ప్రకటించారు. సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆందోళనను ఉధృతం చేస్తామని ప్రకటిస్తూ వారు కూడా సభ నుంచి బయటకు వచ్చారు.



గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటకం

నిజాంసాగర్, అక్టోబర్ 6 (ప్రజా తీర్పు):

నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి గ్రామంలో ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గౌడ సంఘం తరఫున ఈత మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గౌడ కులవృత్తికి ఉపయోగపడే ఈత చెట్లను విస్తారంగా పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో మరిన్ని ఈత మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈత చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గౌడ కుటుంబాలకు కులవృత్తి పరంగా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లయ్య, శంకర్ గౌడ్, రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, ఎక్సైజ్ శాఖ అధికారులు సీఐ సంధ్య, లావణ్య, కానిస్టేబుళ్లు రూపేష్, సంతోష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

- నిబద్ధతతో వ్యాపారం చేయాలి
- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి

జమ్మికుంట అక్టోబర్ 06 ప్రజాతీర్పు

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని షాపుల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని తమ వ్యాపారాన్ని నిబద్ధత కొనసాగించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తెలిపారు. మంగళవారం జమ్మికుంట బస్టాండ్ ఎదురుగా గల లక్ష్మీపతి కిరాణం యజమాని సూదం శివకుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నాడని ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిన స్పందించకపోవడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ లక్ష్మీపతి కిరాణం షాపుకు తాళం వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని అనుమతులతో వ్యాపారం చేసుకుంటే మున్సిపల్ సిబ్బంది సహకరిస్తారని నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తే మున్సిపల్ ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్ను చెల్లించకుండా అనుమతులు తీసుకోకుండా వ్యాపారం చేస్తే ఇలాంటి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కొలువురి కిరణ్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



రెండున్నర కోట్లతో మినీ స్టేడియంలో అభివృద్ధి పనులు: వేముల సాంబయ్య గౌడ్

- స్టేడియం అభివృద్ధికి అంచనాలను పరిశీలించిన ఆర్ అండ్ బి ఏ ఈ

నర్సంపేట అక్టోబర్ 6 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియం అభివృద్ధికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కోరిక మేరకు రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడా సాంస్కృతిక శాఖ మంత్రి వాకటి శ్రీహరి రెండున్నర కోట్ల రూపాయలు తో అభివృద్ధికి సుముఖత వ్యక్తం చేయడంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట ఆర్ అండ్ బి . ఏ ఈ. సందీప్ కుమార్ ని తీసుకెళ్లి స్టేడియం పరిసరాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేయాల్సిన 500 మీటర్ల రన్నింగ్ ట్రాక్, 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, రెండు ఓపెన్ జిమ్లు, క్రికెట్ పిచ్,చ్ వాలీబాల్ కోర్ట్, కోకో కోర్టు, పది టాయిలెట్స్, 30 ఫీట్ల వెడల్పుతో వేదిక, గోడవైపు కూర్చునే విధంగా కారు స్టెప్పులతో మెట్లు, డ్రింకింగ్ వాటర్ ఆర్ఓ ప్లాంట్ ఉ ఫ్రిడ్జ్, ఇండోర్ జిమ్, జి ప్లస్ వన్ 18 రూములతో కాంప్లెక్స్, 10 ఫ్లడ్ లైట్ పోల్స్, ఇతర అభివృద్ధి పనులకు అంచనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, సీనియర్ నాయకులు మండరాజు గౌడ్ ,ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ కటారి ఉత్తమ్ కుమార్, ప్రైవేట్ . పి ఈ టి. మహేష్, అశోక్, పిసి గన్నారపు క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



రెడ్ క్రాస్ ఎన్నికల్లో విజయం సాధించిన కోల అన్నారెడ్డికి ఘన సత్కారం

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు

బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 6)

ఇటీవల జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన ఇంజనీర్ కోల అన్నారెడ్డిని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137- ఏ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వాసుదేవ హాస్పిటల్‌లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేశ్ విడిజి -2 శ్రీ సాగర్ రెడ్డి శ్రవణ్ మహేంద్ర రెడ్డి జిల్లా పిఆర్ఓ పుల్లాల శ్యామ్ ఈద కుమారస్వామి గాలిపల్లి నాగేశ్వర్ చర్మల వెంకటేశ్వర్లు సుధాపల్లి ప్రసాద్,పండగ నాగరాజు అల్లాడి ఆనంద్ కుమార్, ఎస్పి వెంకన్న డాక్టర్ జి అశోక్ డాక్టర్ రామకృష్ణ డాక్టర్ జిఎం కిరణ్ డాక్టర్ శశికాంత్ డాక్టర్ పురుషోత్తం తదితరులు, అలాగే వివిధ అలయన్స్ క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, అలయన్స్ క్లబ్ సభ్యులు మరియు లైఫ్ మెంబర్లకు రక్తం అవసరమైనప్పుడు కోల అన్నారెడ్డిని, జిల్లా కార్యవర్గాన్ని సంప్రదించి రక్తసేవలను పొందవచ్చని తెలిపారు . అలాగే, అలయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలతో కలిసి అలయన్స్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. సేవే లక్ష్యం -- రక్తదానం ప్రాణదానం" అనే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

కబడ్డీ లో ప్రతిభ చూపిన లాస్యశ్రీ

హుస్నాబాద్ అక్టోబర్ 05 రవీందర్ ప్రజా తీర్పు



మహాత్మా జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ పాఠశాల బాలికల హుస్నాబాద్ లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని మడక లాస్య శ్రీ ఈ నెల 2 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు వేములవాడ పట్టణంలో నిర్వహించిన 52 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో సిద్దిపేట జట్టుకు ప్రాతినిధ్యం వహించినట్లు పాఠశాల పి ఈ టీ లలిత తెలియజేశారు. సెప్టెంబర్ మొదటి వారంలో గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన సిద్దిపేట జిల్లా ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ చూపించిన లాస్యశ్రీ ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శివ కుమార్ జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు తెలియజేశారు. రాష్ట్ర పోటీలలో పాల్గొన్న లాస్యశ్రీ ని ఎంజేపి పాఠశాల ప్రిన్సిపల్ వీణ చందన మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

మత్తు పదార్థాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- బొమ్మరెడ్డిపల్లి లో "నషా ముక్త్ భారత్ అభియాన్" అవగాహన సదస్సు

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)

అక్టోబర్ 06:



మత్తు పదార్థాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి మహేశ్వర ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ప్రముఖ బంజారా కళాకారుడు ఎస్పీ నాయక్ కళాబృందం మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ కళాకారులకు పారితోషిక ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి నిషేధిత మత్తు పదార్థాల మోజులో పడి బానిసలుగా మారి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పిల్లల కదలికలపై దృష్టి సారించాలని అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషిచేసి, మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ధర్మారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 108 మంది లబ్ధిదారులకు రూ. 37.58 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డిసిపి రాం రెడ్డి నాయక్, ఏసీపి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, ఎంపీడీవో సుమలత, తహసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రూప్లా నాయక్, అఖిలభారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త నర్సింహులు, ద్యాగేటి ఉదయ్ కుమార్, జంగ మహేందర్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, దేవి జనార్దన్, ఓరేం చిరంజీవి, గాగిరెడ్డి తిరుపతిరెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

- ఆశాలకు ఫిక్స్డ్ వేతనంగా 18 వేల రూపాయలు ఇవ్వాలి
- ఏ ఎన్ సి. టార్గెట్ల పేరుతో ఆశలను వేధింపులకు గురి చేయొద్దు
- బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట అక్టోబర్ 6 ప్రజా తీర్పు ప్రతినిధి

ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టో హామీ నెలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం వెంటనే ఇవ్వాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు డిమాండ్ చేశారు ఈరోజు ఆశ డే సందర్భంగా పలు ప్రైమరీ హెల్త్ సెంటర్లను విజిట్ చేసి వారితో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆశా వర్కర్ కు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేటికి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న ఒక్క హామీ నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే పిఆర్సిలోకి ఆశా వర్కర్లను తీసుకువస్తే ఈ ప్రభుత్వం ఇప్పటికి పిఆర్సి ప్రకటించకపోగా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డి ఏ లను దసరాకు ఇస్తామని ప్రకటించింది. మరి డిఏలు లేని ఆశా వర్కర్లకు స్కీం వర్కర్లకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనం ఎలా పెంచుతారని ప్రశ్నించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మె చేయడానికి కూడా వెనుకడుగు వేయరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశాలతో జాబు చాట్ లో లేని పారితోషకం వర్తించని పనులను అనేకం చేపిస్తున్నారని ఆశాలతో సబ్ సెంటర్ డ్యూటీ చేయాలని కొద్ది మంది మెడికల్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, జిల్లా నాయకురాలు సుజాత ,రమ, రజిత, రమ్య ,జ్యోతి ,కవిత, జ్యోత్స్న ,సృజన తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ లో కాంగ్రెస్ నిరసన

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 06)

కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు..ఓట్లను అక్రమంగా తొలగించడం అత్యంత అనైతికమని,కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు సాగిన నిరసన ర్యాలీలో డీసీసీ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు,లైబ్రరీ చైర్మెన్ సత్తు మల్లేష్ ,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ,కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంజన్ కుమార్ ,నరేందర్ రెడ్డి ,ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇండియా కూటమి,అనుబంధ సంస్థల నాయకులతో కలిసి పాల్గొని సంఘీభావం తెలిపారు.



బతుకమ్మ పనుల ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట అక్టోబర్ 6 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఆడపడుచులు ఆడేటువంటి బతుకమ్మ స్థలాలను మంగళవారం నాడు మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కౌన్సిలర్లుతో కలిసి పనులను పర్యవేక్షించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులు ప్రకృతిని, పూజిస్తూ తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకుంటారని, తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రంగురంగుల కాలిక పూలతో బతుకమ్మను దేవతా పూజిస్తారు అన్నారు, బతుకమ్మపై పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి భక్తిశ్రద్ధలతో కొలుస్తారు, ఆడపడుచుల కలయిక ఎక్కడో ఉన్న కుటుంబ సభ్యులంతా పుట్టింటికి చేరి సంతోషంగా పండుగను పంచుకుంటారని తెలిపారు, 9రోజుల బతుకమ్మ పండుగ క్రమం మహాలయ అమావాస్య రోజున ప్రారంభమయ్యే ఈ సంబరాలు, తొమ్మిదవ రోజైన సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి అన్నారు, ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధల మధ్య జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ వేడుకలకు ఆడపడుచులకు ఇలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా తగు చర్యలను తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొన్నాల మనిషా ప్రకాష్, శ్రీరామోజు రోజా రాణి, బీరం భరత్ రెడ్డి, పున్నం నరసింహారెడ్డి, భూక్య మాతృ రాథోడ్, హన్మకొండ శ్రీధర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ కందిక స్వామి, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



కొప్పురాయి పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ - దాతృత్వం చాటిన డివి సర్ దంపతులు

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 06

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ఎంపీపీఎస్ కొప్పురాయి పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. దేవవరపు వెంకటేశ్వర్లు (డివి సర్), సుజాత దంపతులు ఈ బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. ప్రతి సంవత్సరం కొప్పురాయి స్కూల్ పిల్లలకు బ్యాగులు, నోట్ బుక్స్ మరియు బూట్లు విరాళంగా అందిస్తున్నారు. తాను పుట్టి పెరిగింది, చదువుకుంది కూడా కొప్పురాయి స్కూల్ లోనేనని, తన తండ్రి దేవవరపు సీతారామయ్య పంతులు గారు కూడా ఇదే స్కూల్ లో ఎంతోమంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పారని డివి సర్ తెలిపారు. పుట్టిన ఊరుని, కన్న తల్లిదండ్రులను ఎప్పటికీ మరవకూడదని, అందుకే తన తల్లిదండ్రుల విగ్రహాలను స్కూల్ లో ఏర్పాటు చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం భూక్యా సుమన్, కుంజా సీతారాములు, గ్రామస్తులు బొప్పన వెంకట సుబ్బారావు, ఈసాల రవిదొర, ప్రీ ప్రైమరీ టీచర్లు సుప్రియ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై నోడల్ అధికారి పరిశీలన

- 132 కేవీ పోచంపాడ్ రింగ్ క్లోజ్‌తో సరఫరా మరింత బలోపేతం

కోరుట్ల, అక్టోబర్ 6 ప్రజాతీర్పు



కోరుట్ల ప్రాంతంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించేందుకు చేపడుతున్న చర్యలను టీజీఎన్పీడీసీఎల్ నోడల్ అధికారి, సీఈ ఐపీసీ అండ్ ఆర్ఏసీ కె. వెంకట రమణ పరిశీలించారు.మంగళవారం ఆయన 132 కేవీ కోరుట్ల సబ్‌స్టేషన్‌ను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లోడ్లు, పరికరాల పనితీరు, సరఫరా స్థిరత్వం తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం 132 కేవీ పోచంపాడ్ రింగ్‌ను విజయవంతంగా క్లోజ్ చేయడాన్ని పరిశీలించారు.రింగ్ క్లోజ్ కావడంతో కోరుట్ల పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు ప్రత్యామ్నాయ సరఫరా మార్గం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, ఇతర విద్యుత్ మౌలిక వసతుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. సాంకేతిక లోపాలు తలెత్తిన వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్, డీఈ మెట్‌పల్లి, ఆడెపు భూమేశ్వర్, ఏడీఈ కోరుట్ల తదితరులు పాల్గొన్నారు.

2027లోగా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి

- త్వరలోనే నీళ్లు అందిస్తాం
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- గ్రామ సమస్యల పరిష్కారమే 'పల్లె పల్లెకు పొన్నం అన్న' లక్ష్యం

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 06)



హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగామంగళవారం కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామాన్ని సందర్శించిన మంత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా లేదా పరిశీలించడంతో పాటు, స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

గౌరవెల్లి ప్రాజెక్టుకు ప్రాధాన్యం

గౌరవెల్లి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేసి త్వరలోనే నీటిని అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు ద్వారా 714 ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి ప్రభుత్వ పథకాలను అందిస్తామని చెప్పారు. గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మ్ పాండ్ నిర్మించుకోవాలని సూచించారు. ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని రైతులకు, అధికారులకు సూచించారు.

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని మంత్రి సూచించారు. షుగర్, బీపీ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పాలు, గుడ్లు, పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పుట్టిన పిల్లలకు ఆరు సంవత్సరాల వరకు గుడ్లు, బాలామృతం వంటి పౌష్టికాహారం అందేలా చూడాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, అవసరమైతే అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని సూచించారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ

గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సోలార్ విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న వీ.ఓ. భవనం నిర్మాణానికి రూ.5 లక్షలు నిధులు మంజూరు చేశారు. వాటర్ ప్లాంట్ బోర్‌వెల్, గ్రామపంచాయతీ భవనం తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జాగిని సరోజన, మహంకాళి రేణుకలకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, జడ్పీహెచ్ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకే గ్రామాల పర్యటన చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు శెట్టి సుధాకర్ ఏఎంసీ చైర్ పర్సన్ నిర్మల జయరాజ్ , మాజీ ఎంపీపీ రాచకొండ చక్రధరరావు ఏఎంసి వైస్ చైర్మన్ భీమిరెడ్డి తిరుపతిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బాలల ఆరోగ్యం, భవిష్యత్తు నిర్మాణంలో అంగన్వాడీల సేవలు కీలకం

అంగన్వాడీ సిబ్బందిని సన్మానించిన బీజేపీ నాయకులు

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్)అక్టోబర్ 6

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవకు గుర్తుగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా అచలాపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలను బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ సూచన మేరకు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నౌనూరి సుధీర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా సిబ్బందిని సత్కరిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు బాలల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉందని, చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య అందిస్తూ వారిని భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులను తల్లిదండ్రుల మాదిరిగా ప్రేమ, ఆప్యాయతలతో చూసుకుంటున్న అంగన్వాడీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కొండు రవి, రేవెల్లి శ్రీనివాస్, నాయకులు ఈర్ల సంతోష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అడ్వాల సతీష్, వార్డు సభ్యులు వరిమడ్ల విజయ్, గంగాధరి శ్రీనివాస్, ఏముర్ల రవికుమార్, బొగరపు సతీష్, కౌటం రమేష్, ఎల్లెల శ్రీనివాస్, సంగర్తి భాణేష్, ఉపేందర్, జూపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి అరెస్ట్

కోరుట్ల, అక్టోబర్ 6 ప్రజాతీర్పు



2024లో కోరుట్ల పట్టణంలోని గాంధీ రోడ్‌లో జరిగిన హత్యాయత్నం, నేరపూరిత కుట్ర కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఠాకూర్ వినయ్ సింగ్ (31)ను కోరుట్ల పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.కేసు వివరాల ప్రకారం.. 2024 జూన్ 24న రాత్రి పాత కక్షల నేపథ్యంలో ఫిర్యాదుదారు పొగుల రాజేష్‌పై నిందితులు పథకం ప్రకారం దాడి చేసి హత్యకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో జతీ.చీశీ.341/2024గా కేసు నమోదైంది.ఈ కేసులో ఇప్పటికే ఆా-2 నుంచి ఆా-6 వరకు నిందితులను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. అయితే ప్రధాన నిందితుడు ఆా-1 ఠాకూర్ వినయ్ సింగ్ అప్పటి నుంచి పరారీలో ఉంటూ పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్నాడు.కోరుట్ల సీఐ కె. లక్ష్మీ నారాయణకు అందిన విశ్వసనీయ సమాచారంతో ఎస్ఐ జి. శ్యామ్ రాజ్ తన సిబ్బందితో కలిసి మంగళవారం తెల్లవారుజామున కోరుట్ల బస్‌స్టాండ్ వద్ద వినయ్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసులో అతని పాత్రపై విచారించి, పంచుల సమక్షంలో చట్టప్రకారం పంచనామా నిర్వహించారు.అరెస్ట్‌కు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.నేరాలకు పాల్పడి ఎంతకాలం పరారీలో ఉన్నా చట్టం నుంచి తప్పించుకోలేరని పోలీసులు హెచ్చరించారు.నేరాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల సీఐ కె. లక్ష్మీ నారాయణ, ఎస్ఐ జి. శ్యామ్ రాజ్, పోలీసు సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



అంబేద్కర్ విగ్రహ స్థాపనకు మంత్రి వివేక్ వెంకటస్వామి రూ.50 వేల విరాళం

పిట్లం, అక్టోబర్ 6 (ప్రజా తీర్పు):

పిట్లం మండలం సిద్దాపూర్ గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు తెలంగాణ రాష్ట్ర బొగ్గు, ఉపాధి, శిక్షణ, పారిశ్రామిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రూ.50 వేల విరాళం అందజేశారు. మంత్రి అందించిన రూ.50 వేల చెక్కును దళిత నాయకుడు, సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్ మంగళవారం సిద్దాపూర్ గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యాల సంతోష్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బీసీ, ఎస్సీ, ఎస్టీతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ విగ్రహ స్థాపనకు మంత్రి విరాళం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సిద్దాపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ఆర్థిక సహాయం అందించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన ఆశయాలు, సమాజానికి చేసిన సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత దవులయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పోచయ్య, మిద్దింటి సాయిలు, రాములు, రమేష్, భూతలే హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు

నిజాంసాగర్ / సెప్టెంబర్ 6 (ప్రజా తీర్పు):

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పార్టీ అభివృద్ధికి పాటుపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని నిజం సాగర్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రజా పండరి అన్నారు. మంగళవారం నాడు నూతనంగా నియమితులైన సహకార సంఘాల చైర్మన్ లను ఆయన సన్మానించారు ఈ సందర్భంగా మల్లూరు గ్రామ పిఎసిసి చైర్ పర్సన్ భుజం గారి వినోద వెంకటరెడ్డి లను ఆమె స్వగృహంలో శాలువాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జుక్కల్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సారాధ్యంలో ప్రతి నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలను గుర్తించి ప్రతిఫలంగా అర్హులకు పెద్దపీఠ వేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ భుజంగారి వినోదం మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు రైతులకు అందుబాటులో ఉండి తమ సేవలు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పిట్లం ఏఎంసీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్,, అచ్చంపేట సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి మల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గొల్ల హనుమాన్లు పురటి వెంకట్, అజయ్ రెడ్డి, రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ధరణి కన్స్ట్రక్షన్ నిర్వాకం...పైపులు ధ్వంసం



హుస్నాబాద్ అక్టోబర్ 05 రవీందర్ ప్రజా తీర్పు



ధరణి కన్స్ట్రక్షన్ కు సంబంధించిన టిప్పర్లు, జేసీబీ లు అనేకసార్లు దారిపై నుండి వెళ్లడంతో మంచినీటి పైపులు పగిలి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలోని గంగిరెద్దుల కాలనీలో వాటర్ బోర్ ఉంది. ఊరు నుంచి వెళ్లే వాటర్ మరియు మిషన్ భగీరథ పైపులు సెప్టెంబర్ నెలలో మూడుసార్లు వాహనాల దాటికి పగిలిపోవడంతో ప్రజలకు మంచినీరు అందించాలని గ్రామ సర్పంచి మార్క రాజ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పైపులు అతికి ప్రజలకు సక్రమంగా నీరు అందేటట్లు చేశారు. కానీ వాహనాల ధాటికి పైపులు పగిలి మళ్లీ ఈ సమస్య పునరావృతం అవుతున్నది. ఈ విషయాన్ని ధరణి కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ కు చెప్పగా పెడచెవిన పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అనేక సార్లు ట్యాంకర్లతో పైపుల ద్వారా నీరు అందిస్తున్నారు. ఈ క్రమంలో కొంతమంది నీటిని సరఫరా చేసే పైపులను దొంగిలించి వేయడం జరిగింది. అయితే చుట్టుప్రక్కల ఉన్న పొలాలలో దొంగతనం చేసి దాచి పెట్టారు. ఇలా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేస్తుంటే కావాలని కొంతమంది పనిగట్టుకుని సర్పంచ్ కు చెడ్డ పేరు తీసుకువస్తున్నారని ప్రజలు చెప్తున్నారు. ఈ విషయమై సర్పంచ్ మార్క రాజ్ కుమార్ ను అడగగా కొంతమంది కావాలని రాజకీయం చేస్తున్నారని చెప్పారు. మిషన్ భగీరథ పైపులు పగలడం వల్ల ధరణి కన్స్ట్రక్షన్ వారు, ఆర్ అండ్ బి వారు పట్టించుకోవడంలేదన్నది వాస్తవం. కానీ కొంతమంది పనికిమాలిన వారు గ్రామపంచాయతీ నిర్లక్ష్యంగా చిత్రీకరించి సర్పంచ్ అయిన నాకు చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ప్రజలే సరైన టైంలో ఆరోపణలు చేసే విధంగా ఉసిగొలుపుతున్న వారికి బుద్ధి చెప్తారని అన్నారు. ధరణి కన్స్ట్రక్షన్ నిర్వాకంతో పైపులు పగిలి ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నదని దీనిని నివారించాల్సిన అవసరం ఉందన్నారు.

భూములు కోల్పోతున్నాం, కాలువ రీ డిజైన్ చేయండి

హుస్నాబాద్ అక్టోబర్ 06 రవీందర్ ప్రజా తీర్పు

కాలువలు మరో చోటు నుండి తీయడానికి రీ డిజైన్ చేసే అవకాశాలు ఉన్నా కూడా కమీషన్ల కొరకు మాత్రమే అధికారులు చేయడం లేదని రైతులు ఆరోపించారు. హుస్నాబాద్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ల పక్క నుండి గతంలో కాలువ తీశారు. ఇలా తీయడం వల్ల ఒక గుంట రెండు గుంటలు ఉన్న రైతులు నష్టపోవలసి వస్తుందని మరో చోటు నుండి కాలువ తీయాలని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా మంగళవారం ఇరిగేషన్ అధికారులు మరియు ఎమ్మార్వో 13ఎల్ కాలువను సర్వే చేయడానికి వచ్చారు. దీంతో రైతులు వారిని అడ్డుకున్నారు. ఎందుకంటే నిరుపేద కుటుంబాలకు చెందిన భూములు ఒక గుంట, రెండు గుంటలు ఉన్నవారు కావడం చేత నష్టపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మరో చోటు నుండి కాల్వ తీయడానికి రీ డిజైన్ చేయాలని రైతులు చెప్తున్నారు. పొలాలే కాకుండా ఇంటి స్థలాలు, చర్చి కూడా ఈ కాలువ కోసం పూర్తిగా కూల్చివేశారు. రైతులను ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు రీ డిజైన్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో లక్ష్మారెడ్డికి కాలువలు మరో చోటు నుండి తీయాలని పేర్కొంటూ వినతిపత్రం ఇచ్చారు. డిమాండ్ చేసిన రైతుల్లో 13ఎల్ కాలువ బాధితులు మర్యాల రాజిరెడ్డి, కొరిమి పితాంబరం, జాల జ్యోతి కుమార్, జాల లక్ష్మయ్య, కోటేశ్వరరావు, బొజ్జ హరీష్, బొల్లి శ్రీనివాస్, గుర్రాల అరుణ, కూతాటి విజయభాస్కర్, ఇల్లందుల తిరుపతి, గొర్ల బాలయ్య కుమారస్వామి ఉన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020